రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## కాంగ్రెస్ వార్‌రూమ్‌పై పోలీసుల దాడి దారుణం



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

**షాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** తెలంగాణ కాంగ్రెస్ వార్ రూమ్‌పైన పోలీసులు దాడి హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్ తెలిపారు. గురువారం హైతాబాద్ లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.... హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వ్యూహకర్త సునీల్ ఆఫీస్‌పై దాడి హేయమైన చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తుంటే పోలీసులు ఇలా వ్యవహరించడం దారుణమని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేఖర్, నాయకులు జహంగీర్, రవి, పాష, యాదయ్య, లక్ష్మయ్య, శ్రీరాములు ఉన్నారు.

# అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన పరిగి

**-డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా మహాపడిపూజ**
**-వేలాది మంది భక్తులతో కిటకిటలాడిన పట్టణం**
**-పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు, అభిమానులు**
**-హాజరైన ఎమ్మెల్యే మహేష్, ఎమ్మెల్సీ మహేందర్**

స్వామియే శరణం అయ్యప్పా, సర్వేజనా సుఖినోభవంతు.. లోకా సమస్త సుఖినోభవంతు స్మరణతో పరిగి పట్టణం మారుమోగింది. వేలాదిగా తరలివచ్చిన అయ్యప్ప దీక్షాధారులు, భక్తులు, మహిళలతో పరిగి మినీ స్టేడియం కిటకిటలాడింది. డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి, ఆయన కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో గురువారం శబరిమలై అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. పరిగి నియోజవర్గంలోని కులకచర్ల, చౌడాపూర్, దోమ, గండీడ్, మహ్మదాబాద్, పరిగి, పూడూరు మండలాల నుంచి వేలాదిగా తరలివచ్చారు. అంతేకాకుండా వికారాబాద్, చేవెళ్ల, తాండూరు, కోస్గి, కొడంగల్ తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున విచ్చేసి మహాపడిపూజను తిలకించారు. సుమారు పది వేల మంది ఈ మహాపడిపూజకు హాజరై ఉంటారని స్థానికంగా ఓ అంచనా. గతంలో ఎన్నడూ లేని విధంగా పడిపూజ జరిపారని అంటున్నారు. పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున తరలిరావడం గమనార్హం. పట్టణంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఉదయం 10:30 గంటల నుంచి ప్రారంభమైన పడిపూజ మధ్యాహ్నం 2:30 గంటల వరకు కొనసాగింది. శబరిమల దేవస్థానం నుంచి విచ్చేసిన బ్రహ్మశ్రీ శంభూనంభూద్రి, గురుస్వాములు ఈశ్వరయ్య, సతీష్, వెంకటరాంరెడ్డి, గోపాల్, శివకుమార్‌గౌడ్, ఆంజనేయులు, బీ.అవినాష్‌రెడ్డి తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు హనుమాన్ టెంపుల్ నుంచి ప్రారంభమైన ఊరేగింపులో ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి, బుయ్యని మనోహర్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరైనారు. మహాపడి పూజ సందర్భంగా అయ్యప్ప దీక్ష, పవిత్రత, విశిష్టత గురించి గురు స్వాములు వివరించారు. అయ్యప్ప మాల ధారణ చేసిన భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి, తాండూరు టీఆర్ఎస్ లీడర్లు పూజా కార్యక్రమానికి విచ్చేసి ప్రసాదం స్వీకరించారు. ఆర్‌బీఎల్ సీఎండీ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షణలో భక్తులకు భోజన వసతులు కల్పించారు.








# విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**-ఉపాధ్యాయులు బాధ్యతయుతంగా పనిచేయాలి**
**-మెనూ ప్రకారం భోజనం అందించకుంటే ఏజన్సీని మార్చాలి**
**-జిల్లా విద్యాధికారి రేణుక దేవి**



విద్యార్థులను,ఉపాధ్యాయులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న డిఈఓ

**పెద్దేముల్, డిసెంబరు 15, ప్రభాతవార్త:**
విద్యార్థుల, మధ్యాహ్న భోజనం పట్ల ఉపాధ్యాయులు నిర్లక్షం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా విద్యాదికారి రేణుక దేవి హెచ్చరించారు. పెద్దేముల్ మండలం మంబాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 14 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం తిని అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. అందుకు గురువారం జిల్లా విద్యాదికారి రేణుక దేవి పాఠశాలను సందర్శించి విద్యార్థులను, ఉపాధ్యాయులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నీళ్ళ ట్యాంక్, బియ్యము,పప్పు, వంటగదిని,పాఠశాల పరిసరాలను ఆమే పరిశీలించారు. ఉడికి ఉడకని అన్నం, నీళ్ళచారు, భోజనంలో పురుగులు వస్తున్నాయని దీంతో తాము అస్వస్థతకు గురైనామని విద్యార్థులు డిఈఓకు తెలిపారు. ఈ సందర్భంగా డిఈఓ రేణుకదేవి మాట్లాడుతూ మెను ప్రకారం భోజనం వడ్డించకుంటే చర్యలు తప్పవని, అవసరమైతే (సీసీహెచ్) ఏజన్సిని మార్చి కొత్తవారిని నియమించేలా చూడాలని అన్నారు. ఇంట్లో ఏ విధంగా వంట వండుకుంటున్నామో పాఠశాలలో కూడా అలాగే మద్యాహ్న భోజనంపై ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలని అన్నారు. విద్యార్థులకు ఏమైన జరిగితే ఎవరు బాధ్యులని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రతి రోజు మెను ప్రకారం ఒక విద్యార్థికి ఎన్ని గ్రాముల బియ్యం, పప్పు, నూనే ఏ విధంగా ఇస్తున్నారని ఉపాధ్యాయులని అడుగగా ఎవరు కూడా సమాధానం చెప్పకపోవడంతో ఆమే అసహనం వ్యక్తంచేశారు. 18 మంది ఉపాధ్యాయులున్న ఎవరు కూడా భాధ్యతగా వ్యవహరించకపోవడం పట్ల ఆమే అసంతృప్తిని వ్యక్తంచేశారు. ఇక ముందు ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా చూసుకోవాలని, లేనిచో మెమోలు జారీచేస్తామని హెచ్చరించారు. మంచి నీటి కోసం నూతన ట్యాంకును నిర్మించాలని, వాష్ రూమ్‌లకు నీరు సరఫరా అయ్యే విధంగా చూడాలని ఎస్ఎంసి చైర్మెన్ మర్పల్లి శ్రీనివాస్, హెచ్ఎం రాములుకు సూచించారు. 6, 10వ తరగతి విద్యార్థులకు డిఈఓ అడిగిన ప్రశ్నలకు వారు సమాధానం చెప్పడంతో సంతృప్తిని వ్యక్తంచేస్తు, పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# మేడ్చల్‌లో మొదలైన బొడ్రాయి ప్రతిష్ట ఉత్సవాలు

**మేడ్చల్, డిసెంబర్ 15. ప్రభాతవార్త :**
మేడ్చల్‌లో బొడ్డురాయి పున:ప్రతిష్ట మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేద పండితులు ఉదయం గణపతి పూజతో ప్రారంభించి పుణ్యవచనం, పండప పూజతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రాలతో పట్టణం మారుమ్రోగింది. పట్టణ ప్రముఖులు, నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్సవంలో పాల్గొన్నారు. ఉత్సవం సందర్భంగా పట్టణంలోని పురవీదులు విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ రమేష్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, వివిద పార్టీల నాయకులు పాల్గొన్నారు.



మేడ్చల్‌లో గురువారం ప్రారంభమైన బొడ్డురాయి పండుగ ఉత్సవాలు

# పండుగలకు ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**-రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి**
**-క్రైస్తవ సోదరులకు దుస్తులు పంపిణీ**
**-క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి**

**శామీర్‌పేట, డిసెంబరు 15, ప్రభాతవార్త**
కులమతాలకు అతీతంగ అన్ని పండుగలకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తూ కొత్త బట్టలను అందజేస్తుందని, క్రిస్టమస్ పండుగ సందర్భంగ క్రైస్తవ కుటుంబాల వారికి కొత్త బట్టలను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. గురువారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామ పరిధిలో ఉన్న అన్య కన్వెన్షన్ హాల్‌లో క్రైస్తవ కుటుంబాల వారికి కొత్త బట్టలను మంత్రి విచ్చేసి పంపిణీ చేశారు. క్రైస్తవ సోదరులు క్రిస్టమస్ పండుగను ఘనంగ జరుపుకోవాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ పేదలను ఆదుకోవటానికి పండుగలను ప్రోత్సహించటానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. క్రిస్టమస్ పండుగ సందర్భంగ క్రైస్తవ కుటుంబాల వారికి కొత్త బట్టలు తెలంగాణ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఏ ప్రభుత్వాలు కూడ గతంలో పండుగలకు ఏ మతం వారికి కూడ బట్టలు పంపిణీ చేయలేదన్నారు. క్రైస్తవులు ఎక్కువగా వైద్య,విద్య పరంగ సేవా కార్యక్రమాల్లో పాల్గొనటం జరుగుతుందన్నారు. ఉప్పల్‌లో క్రైస్తవుల కోసం రెండు ఎకరాల భూమి సుమారు 70కోట్ల రూపాయల విలువగల దాన్ని క్రైస్తవుల కోసం కేటాయించటం జరిగిందని, 10కోట్ల రూపాయలు కూడ సిఎం కెసిఆర్ మంజూరు చేశారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉండాలని, ప్రభుత్వానికి మద్దతుగా ఉండాలని, సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలన్నారు. క్రైస్తవులకు కొత్తబట్టలు ప్రారంభోత్సవం సందర్భంగ సుమారు 50మందికి కొత్త బట్టలు పంపిణీ చేశారు. క్రైస్తవ సోదరులకు కొత్త బట్టల పంపిణీ తరువాత భోజనవసతి సౌకర్యం కూడ వారికి కల్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మదుకర్‌రెడ్డి, అలియాబాద్ గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, ఎంపిటిసి డి.సాయి బాబు, జిల్లా పరిషత్ కోఆప్షన్‌సభ్యులు జహీర్, మేడ్చల్ ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, శామీర్‌పేట మండల రైతుబంధు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, డైరక్టర్ భూమిరెడ్డి, మండల డిప్యూటీ తహసీల్దార్ వెంకట్‌నర్సింహ్మారెడ్డి, ఆర్ఐ కుమార్, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పి.సతీష్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు నర్సింహ్మారెడ్డి, మండల టిఆర్ఎస్ నాయకులు సి.శ్రీనివాస్‌రెడ్డి, తూంకుంట మున్సిపాల్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఎం.శ్రీనివాస్‌రెడ్డి, పి.వీరారెడ్డి, పలువురు నాయకులు, ఫాస్టర్లు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.



శామీర్‌పేట మండలం అలియాబాద్‌లో క్రిస్టమస్ పండుగ కోసం క్రైస్తవులకు కొత్త బట్టలు పంపిణీ చేసిన మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు

## ఢిల్లీలో హోంమంత్రిని కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే



**తలకొండపల్లి డిసెంబర్15,ప్రభాతవార్త :**
కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గురువారం ఢిల్లీలో తెలంగాణ హోం మంత్రి మహమ్మద్ అలీని కలిశారు.బుధవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో సిఎం కెసిఆర్ టిఆఎస్ పార్టీని బిఆర్ఎస్‌గా మార్చడంతో ఢిల్లీలో కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరైన సందర్భంగా వివిధ అంశాలపై తెలంగాణ హోం మంత్రి మొహమ్మద్ అలీని కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కెసిఆర్ భారతదేశంలో ఒక చరిత్ర సృష్టించబోతున్నట్లు వారి తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఎవరు ఊహించని విధంగా ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించాడని అదే విధంగా బిఆర్ఎస్ పార్టీతో దేశంలో పేద ప్రజలందరికి మరో ప్రత్యామ్నాయని చూపబోతున్నట్లు తెలిపారు.కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం,రైతు కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రావు,తదితరులు ఉన్నారు.

## రంగాపూర్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

**పరిగి డిసెంబర్15,ప్రభాతవార్త :**
బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు.గురువారం పరిగి మండలంలో రంగాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు,ఎంపిపి అరవింద్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క కుటుంబానికి అందుతున్నాయని 14 సంవత్సరాలు పోరాడి సాధించిన తెలంగాణలో సిఎం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు దేశంలో అన్ని రాష్ట్రాలకు అందేలా చూడాలని బిఆర్ఎస్ పార్టీ స్థాపించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు,ఎంపిటిసి,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

# ధరణి సమస్యలతో దద్దరిల్లిన మండల సభ

**-అధికారుల గైర్హాజరుపై తీరుపై మండిపడ్డ సభ్యులు**
**-సమస్యలు పరిష్కరించకుండా సభలు ఎందుకు**
**-ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు**
**-చేవెళ్ల మండల పరిషత్ అధ్యక్షురాలు మల్గారి విజయలక్ష్మి**

**చేవెళ్ళ, డిసెంబరు 15, ప్రభాతవార్త**
ధరణితో సమస్యలు మరింతగా ఉత్పన్నమౌతున్నాయని, రెవెన్యూ సమస్యలు పరిష్కారంకాకుండా రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని సభ్యులు అగ్రహం వ్యక్తం చేశారు. గురువారం చేవెళ్ళ మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్యసమావేశం ఎంపిపి మల్గారి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. రెవెన్యూలో సమస్యలు సమస్యలుగానే ఉంటూన్నాయని, కేవలం రిజిస్ట్రేషన్ ప్రక్రియ తప్పితే ఏలాంటి సమస్యలు పరిష్కరించడం లేదని సభ్యులు అగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు సర్వసభ్య సమావేశానికి వస్తే సమస్యలు పరిష్కారానికి మార్గం దొరుకుతుందని సభ్యులు నిలదీశారు. ముదుపులిస్తేనే ధరణిలోని తప్పులను సరిచేస్తున్నారని, కలెక్టర్ కార్యాలయం అవినీతికి నిలయంగా మారిందిందంటూ సభ్యులు అగ్రహం వ్యక్తం చేశారు. రానున్న మండల సర్వసభ్యసమావేశంకు మంత్రిని, జిల్లా పరిషత్ చైర్మన్‌ను, ఏమ్మెల్యేను తప్పకుండా అహ్వానిస్తామని చేవెళ్ల ఎంపిడిఓ హిమబిందు సమాదానం చేప్పారు. విద్యుత్ సమస్యలతో జనం సతమతమౌతున్నారని, విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో అదికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని, సమస్యలను పరిష్కరించాలని పిర్యాదులు చేస్తే విద్యుత్ శాఖ సిబ్బంది దురుసుగా సమాదానం చేప్పున్నారని సభ్యులు పిర్యాదులు చేశారు. సర్పంచులకు కనీసం విద్యుత్ శాఖ అధికారులు మర్యాదను కూడ ఇవ్వడంలేదని పలువురు సభ్యులు అగ్రహం వ్యక్తం చేశారు.దేవరంపల్లి వాగులో ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా ప్రహరిగోడను నిర్మిస్తున్నారని, ఇరిగేషన్ అధికారులకు పిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని దేవరంపల్లి సర్పంచ్ నరహరిరెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు.మండల స్ధాయి అధికారులు సమావేశంకు రాకుండా కింది స్ధాయి సిబ్బందిని సమావేశంకు పంపించడం సరికాదని సభ్యులు అగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయాలకు అధికారులు సక్రమంగా రావడంలేదని సభ్యులు పిర్యాదు చేశారు. ఇందుకు ఎంపిపి మల్గారి విజయలక్ష్మి గ్రామాలల్లోని సమస్యలను ధశలవారిగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ధరణీలోని సమస్యలను జిల్లా అధికారులల దృష్టికి తీసుకువెల్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. వచ్చే సమావేశానికి మంత్రిని, జిల్లా పరిషత్ చైర్మన్‌ను, ఏమ్మెల్యేను తప్పకుండా పిలుస్తామన్నారు.మండలంలో విద్యవైద్యంకు అధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు.విద్య వైద్యంకు ప్రభుత్వం నిదులు మంజూరు చేస్తుందన్నారు. అధికారులు తపక్కుండా సమావేశంకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ హిమబిందు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఇఓ అక్బర్, డిఓ జగన్‌రెడ్డి, సిడిపిఓ శోభరాణి, ఎఓ తులసి, అర్ఐలు రాజేష్,ఎంపిటిసిలు వసంతం, రాములు, నరేందర్, సర్పంచులు మాణిక్యరెడ్డి, నరహరిరెడ్డి,జాంగీర్ తదితరులు పాల్గోన్నారు.




చేవెళ్ల మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల మండల పరిషత్ అధ్యక్షురాలు మల్గారి విజయలక్ష్మి

## ప్రైవేటు స్థలాల్లో నిర్వహిస్తున్న నర్సరీలను ప్రభుత్వ స్థలాల్లోకి మార్చాలి

**-జిల్లా కలెక్టర్ నిఖిల**

**వికారాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** జిల్లాలో ప్రైవేటు స్థలాలలో నిర్వహిస్తున్న నర్సరీలను ప్రభుత్వ స్థలాలలోకి వారం రోజులలో మార్చాలని జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత అధికారుల ు ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో హరితహారం నర్సరీలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య ప ులు తదితర అంశాలపై మండల మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... హరితహారంలో భాగంగా లక్ష్యం మేరకు మొక్కలు పెంచేందుకు గాను నాణ్యమైన మట్టితో బ్యాక్ ఫిల్లింగ్ చేపట్టాలని సూచించారు. స్థానికంగా లభించే నాణ్యమైన విత్తనాలు విత్తి వంద శాంతం మొక్కలు మొలకెత్తేలా చూడాలని అన్నారు. ఇట్టి పనులు వారం రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు, ఎంపీఓలు, మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించాలని తెలిపారు. నర్సరీలలో ఉన్న మొక్కలకు ప్రతివారం ట్యాంకుల ద్వారా నీరు తెప్పించి పట్టాలన్నారు. ప్రతి నర్సరీలో మొక్కల వివరాలు తెలిపే రిజిస్టర్ ను ఖచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. వన సేవకుల ద్వారా నర్సరీల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించి లక్ష్యం మేరకు నాణ్యమైన మొక్కలు అందించాలని అన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలకు సంబంధించిన స్థల సేకరణ పనులు తహసీల్దారుల సహకారంతో చేపట్టి వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. క్రీడా ప్రాంగణాలలో పిచ్చి మొక్కలు తొలగించి అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. అన్ని గ్రామ పంచాయ తీలలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు నిర్వహించి గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ క్రింద చేపట్టిన పలన్నింటికీ వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని, పంచాయతీ కార్యాలయాలలో నిర్వహించాల్సిన 32 రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించి, జాబ్ కార్డు వివరాలు అప్డేట్‌గా ఉండేలా ఎంపీడీవోలు పర్యవక్షిస్తూ ఉండాలని అన్నారు. జిల్లాలో మొదటి విడతాగా మంజూరైన మన ఊరు - మన బడి పనులు వేగవంతం చేసి పాఠశాలలు అందంగా తీర్చిదిద్దేం దుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. పనులకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, పనులు పూర్తయిన వెంటనే ఎప్పటి కప్పుడు బిల్లులు చెల్లింపు కొరకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి అశోక్‌కుమార్, డీఆర్‌డీఓ కృష్ణన్ పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నిఖిల

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు

**-ఎస్సై రవిగౌడ్**

**కొడంగల్,డిసెంబర్ 15ప్రభాతవార్త**
మద్యం సేవించి వాహనాలు నడపడం,ట్రాపిక్ నిబంధనలు పాటించని వాహనదారులపై కేసుల నమోదుతో చర్యలు తప్పవని ఎస్సై రవిగౌడ్ అన్నారు.గురువారం మండల పరిధిలోని చిట్లపల్లి స్టేజీ సమీపంలోని కమాన్ దగ్గర ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు.వాహనదారులకు బ్రీత్ అనలైజర్‌తో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు.మద్యం సేవించి వాహనాలు నడుతున్న 5గురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.అలాగే వాహనదారులు వాహనాలకు సంభందించిన ఆర్సీ,డ్రైవింగ్ లైసన్స్,ఇన్సూరెన్స్ లేని వాహనదారులకు ఫైన్‌లు విధించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు ప్రతి వాహనదారుడు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.అలాగే వాహనాలు నడిపే సమయంలో డ్రైవింగ్ లైసన్స్‌లు,ఆర్సీ,ఇన్సూరెన్స్ తదితర దృవపత్రాలను తప్పని సరిగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు.ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మేట్‌లు ధరించి సురక్షితంగా ప్రయాణం చేయాలన్నారు.కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



కొడంగల్ సమీపంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్న ఎస్సై

## స్వామి వారి కళ్యాణం..చూతం రా..రండి

**కొమురవెల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** భక్తుల కొంగు బంగారం కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి వారి కళ్యాణ మహోత్సవం ఈనె 18న అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నారు. ఈ కళ్యాణ ఉత్సవానికి రాష్ట్రంలోని నలుమూలలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు. దీంతో అలయవర్గాలు స్వామి వారి కళ్యాణ అహ్వానపత్రికలను ఇప్పటికే మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు, దాతలు, అధి కారులకు, భక్తులకు పంపిణీ చేస్తున్నారు. స్వామి వారి క్షేత్రంలో నిర్వ హించే ఈ మహోత్సవాన్ని కన్నులారా చూసి తరించాలని అలయవర్గాలు కోరుతున్నాయి. స్వామివారి కళ్యాణోత్సవ వేడుకలను అలయవర్గాలు రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. కొము రవెల్లి పుణ్యక్షేత్రంలోని ఇంద్రకీలాద్రి అలయ ప్రాంగణంలోని తోట బావి వద్ద నిర్మించిన కల్యాణ వేదిక వద్ద స్వామి వారి కళ్యాణం నిర్వహిం చనున్నారు. వరుడు శ్రీ మల్లికార్జున స్వామి, వధువులు శ్రీ ముడాలాదేవి, శ్రీ కేతమ్మ దేవీల కళ్యాణ మహోత్సం ఈనెల 18న ఉదయం 10.45 నిర్వహిం చనున్నారు. కన్యాదాతలుగా మహదేవుని వంశస్థులు, స్వీకర్తలుగా పడిగన్న గారి వంశస్థులు వ్యవహారించనున్నారు.

## గణిత పోటీ పరీక్షల్లో భూంపల్లి విద్యార్థులు ఘన విజయం

**మిరుదొడ్డి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్బర్‌పేటభూంపల్లిలో గురువారం మండలస్థాయి గణిత పోటీ పరీక్షలు ఆరు ఉన్నతపాఠశాల విద్యార్థులు హాజరుకాగా ఆంగ్ల మాధ్య మం నుంచి పూజ, భూంపల్లి మౌనిక, హన్సిక, పోతరెడ్డిపేట తెలుగు మా ధ్యమం నుంచి అశ్విత రామేశ్వరంపల్లి నుంచి నందిని ఎంపికయ్యారు. విద్యార్థులను ఎంఈఓ ప్రభుదాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జగదీశ్వ ర్ వివిధ పాఠశాలల నుంచి వచ్చిన గణిత ఉపాధ్యాయులు భాగమ్మ, దయాసాగర్‌రెడ్డి, వీరేశం, జనార్ధన్, బిక్షపతి, భాస్కర్, జీవన్, లక్ష్మీ, నరసయ్యలు విద్యార్థులను అభినందించారు.

## లింగవివక్ష రహిత సమాజం కోసం ఉద్యమించాలి
### షీటీం ఏఎస్ఐ మల్లేశం

**హుస్నాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త :** లింగవివక్ష రహిత సమాజం కోసం జాతీయ ఉద్యమంలో భాగంగా పోరు సాగించాల్సిన అవసరం ఉందని హుస్నాబాద్ షీటీం ఇంచార్జి మల్లేశం తన బృందంతో మండలంలోని మహ్మదాపూర్ గ్రామంలోని స్వశక్తి గ్రూప్ మహిళా సంఘాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ బాల్యవివాహాల అరికడుతూ వారి ఎదుగుదలకు ప్రోత్సహించే వారిగా తీర్చిదిద్దాలని దాంతో పాటు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని ఇందుకోసం సామాజిక మాధ్యమాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ రజిత, దుద్యానాయక్ తదితరులు పాల్గొన్నారు. అక్రమ మహిళా రవాణాపై కూడా వారికి అవగాహన కల్పించారు.

### గణితంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రతిభా పత్రాల అందజేత

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 15(ప్రభాతవార్త):** మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్షను నిర్వ హించగా తెలుగు మీడియం నుండి ప్రథమ బహుమతి గొల్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.మైత్రి, ద్వితీయ బహుమతి చాట్లపల్లి జెడ్‌పిహెచ్ ఎస్ విద్యార్థిని సి.పూజిత, గొల్లపల్లి జెడ్‌పిహెచ్ఎస్‌కు చెందిన జె.అరుణ జ్యోతి తృతీయ బహుమతి సాధించగా ఇంగ్లీష్ మీడియం నుండి ప్రథమ బహుమతి తీగుల్ జెడ్‌పిహెచ్ఎస్ విద్యార్థి బి.వినయ్, ద్వితీయ బహుమతి కె.కల్పన, తృతీయ బహుమతి మునిగడప జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాల విద్యా ర్థిని ఎం.రమ్య విజేతలుగా నిలువగా వారికి జగదేవ్‌పూర్ మండల గణిత ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు ఎ.శ్రీనివాస్, శివప్రసాద్‌లు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్షుడు చిలుకూరి వెంకట్రాంరెడ్డి, చాట్లపల్లి ప్రధానోపాధ్యాయుడు ఎండి.అప్జల్‌హుస్సేన్, జగదేవ్‌పూర్ బాలికల ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీవాణి, మండల గణిత ఉపాధ్యాయులు రవీందర్, ప్రభాకర్, ప్రసన్న లక్ష్మి, విద్యాసాగర్, అనిల్‌కుమార్, మంజుల, సంతోషికుమారి, షకీల్ అహ్మద్, రాధిక, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు సబ్సిడీపై రుణాలు అందిస్తున్న ప్రభుత్వం
### బిఆర్ఎస్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు అక్బర్

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** టి. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ సబ్సిడి రుణాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారని బిఆర్ఎస్ పట్టణ మైనార్టీ విభాగం అధ్యక్షులు అక్బర్ తెలిపారు. గురువా రం అయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 16 నుంచి రుణాల కోసం అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. నిరుపేద మైనార్టీలకు ఉపాధి కల్పించడానికి దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్సీడీ రుణాలు అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందించే సబ్సీడి రుణాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలో గుణాత్మక మార్పు కోసం సిఎం కెసిఆర్ ప్రారంభించిన బిఆర్ఎస్‌కు మైనార్టీలు వెన్నంటి నివాలువాలన్నారు. జిల్లాలో మైనార్టీలకు సబ్సీడి రుణాలు అందించడానికి కృషి చేసిన రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్ విశ్వవిద్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ

శామీర్‌పేట డిసెంబర్15, ప్రభాతవార్త : ఆర్‌వి విశ్వవిద్యాలయం స్వతంత్ర వి ద్య కోసం భారతదేశం యొక్క ఆధునిక విశ్వవిద్యాలయం 2023-24 సంవ త్సరానికి అడ్మిషన్లను ప్రారంభించింది. స్కూల్ ఆఫ్ బిజినెస్, స్కూల్ ఆఫ్ ఎక నామిక్స్, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, స్కూల్ ఆఫ్ డిజైన్ అండ్ ఇన్నోవేషన్, స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ మరియు కొత్తగా ప్రారంభించిన స్కూల్ ఆఫ్ లా ఆరు పాఠశాలల్లో అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌ల కోసం యూనివర్సిటీ దరఖాస్తులను స్వీకరిస్తుంది. ఆర్ విశ్వవిద్యాలయంలో ఒక ఇంటర్ డిసిప్లినరీ, అనుభవపూర్వక అభ్యాస వాతావరణాన్ని అందిస్తున్నాము, క్లిష్టమైన మరియు సృజనాత్మక ఆలో చనల ద్వారా ఇప్పటికే ఉన్న సూత్రాలను సవాలు చేస్తూ కొత్త జ్ఞానాన్ని పొం దేందుకు మా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాము మా కోర్సులు అనిశ్చిత ప్రపం చ కోసం సిద్ధం చేయడంలో వారికి సహాయపడటానికి సమర్థవంతమైన క మ్యూనికేషన్, క్రిటికల్ థింకింగ్ మరియు సమస్య పరిష్కారం యొక్క జీవి తకా ల నైపుణ్యాలను పొందేందుకు రూపొందించబడ్డాయి. ప్రపంచ స్థాయి సంపూర్ణ విద్యతో మా విద్యార్థులను శక్తివంతంగా మరియు నైపుణ్యవంతులుగా చేయ డాన్ని మేము విశ్వసిస్తున్నామని వైఎస్ఆర్ మూర్తి, ప్రొఫెసర్, వ్యవస్థాపక వైస్ ఛాన్సలర్, ఆర్ యూనివర్సిటీ అన్నారు. అభ్యర్థులు యూనివర్సిటీ వైబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ అప్లికేషన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించింది.

## దేశంలో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది

కంటోన్మెంట్, డిసెంబర్ 15 ప్రభాతవార్త: కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు విసిగెత్తిపోయారని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని జిహెచ్ఎంసి మా జీ కో-అప్షన్ సభ్యుడు సి.నర్సింహ్మా ముదిరాజ్ తెలిపారు. న్యూ ఢిల్లీలో నిర్వహించిన బిఆర్ఎస్ సమావేశానికి కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి న్యూ ఢిల్లీలో జరిగిన సమావేశానికి ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భం గా ముఖ్య మంత్రి కేసిఆర్‌కు నర్సింహ్మా ముదిరాజ్ అభినందనలు తెలియజేశారు.

### క్రిస్మస్ వేడుకలు సంతోషంగా జరుపుకోవాలి : తేలుకుంట

కంటోన్మెంట్, డిసెంబర్ 15 ప్రభాతవార్త: పేద క్రిస్టియన్లు క్రిస్మస్ వేడుకల ను సంతోషంగా జరుపుకోవాలని సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్‌గుప్త తెలిపారు. కంటోన్మెంట్ 5వ వార్డు 108 బజార్‌లో నివాసం ఉంటున్న క్రిస్టి యన్ మహిళలకు తేలుకుంట సతీష్‌గుప్త ఉచితంగా చీరలు పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమంలో పికెట్ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మీనా, శైలజా, ఫాస్టర్ శ్యామ్, ప్రతినిధులు కరణ్‌సింగ్, కుమార్, మధు, రాన్ సమ్ తదితరులు పాల్గొన్నారు.

## లోయర్ ట్యాంక్ బండ్ పేలుడు ఘటన బాధితులను పరామర్శించిన డిప్యూటీ మేయర్

తార్నాక, డిసెంబర్ 15 ప్రభాతవార్త: లోయర్ ట్యాంక్ బండ్ వద్ద జరిగిన బాంబు పేలుడు ఘటన బాదితులను డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పరామర్శించారు. విషయం తెలియగానే హుటాహుటిన ఆమె, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, అధికారులతో కలిసి ఘట నా స్థలానికి చేరుకొని బాదితులను పరామర్శించి వారితో వివరాలను తెలు సుకున్నారు. వెంటనే డిప్యూటీ మేయర్ క్షతగాత్రులను గాంధీ ఆసుపత్రికి తరలించి గాంధీ ఆసుపత్రి సూపరెండెంట్ డా. రాజారావుతో ఫోన్లో మాట్లా డి వారికి మెరుగైన చికిత్స చేయాలని ఆదేశించారు. మంత్రి కేటీఆర్ సహ కారంతో బాదితులను ఆదుకుంటామని వారికి బరోసానిచ్చారు. ఈ కార్య క్రమంలో గాంధీనగర్ ఇన్స్‌పెక్టర్ మెహన్‌రావు, జోనల్ కమీషనర్ శ్రీని వాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# మండలంలోని సమస్యలు త్వరలో పరిష్కరిస్తాం
### మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి కొక్కుల కీర్తిసురేష్

**కోహెడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సమస్య, కస్తూర్బా పాఠశాలలోని సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ఎంపిపి కొక్కుల కీర్తిసురేష్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కొక్కుల కీర్తిసురేష్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం లో వివిధ గ్రామాలలోని పలుసమస్యలపై సభ్యులు అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా కూరెళ్ల సర్పంచ్ గాజుల రమేష్ మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో సీసీరోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు కానీ ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. పాఠ శాలలో చదివే బాలికలకు కోతుల బెడద ఎక్కువగా ఉండడం వల్ల దినదినగండంగా గడపాల్సి వస్తుంద న్నారు. కోతులు పాఠశాలలోకి రాకుండా చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, అలాగే పాఠశాలలో నీటి సమస్య తీవ్రంగా ఉందని ఎంపిపి, జడ్పీటిసి పాఠశాలను సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. దీంతో ఎంపిపి, జడ్పీటిసి స్పందించి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా సరిగా లేకపోవడంవల్ల గ్రామ పంచాయతీలకు అధిక విద్యుత్ బిల్లుల భారాన్ని భరించాల్సి వస్తుందని మిషన్ భగీరథ నీటి సర ఫరాకు చర్యలు చేపట్టడంతో పాటు మిషన్ భగీరథ ఉన్నతాధికారులతో గ్రామాలల్లో సమీక్షలు నిర్వహిం చాలన్నారు. ఇటీవల ప్రభుత్వం పెద్ద సంఖ్యలో పింఛన్లను మంజూరు చేసినప్పటికీ వివిధ కారణాల వల్ల అన్నిరకాలుగా అర్హులై ఉండీ పింఛన్లు రాని అర్హులకు మళ్లీ మంజూరు చేసే అంశాన్ని పరిశీలిం చాలని కోరారు. అనంతరం ఎంపిపి కీర్తిసురేష్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై స్పందిస్తూ త్వర లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటిసి నాగరాజు శ్యామల మధుసూదన్‌రావు, వైస్ ఎంపిపి తడకల రాజిరెడ్డి, ఎంపిడిఓ మధు సూదన్, వివిధ శాఖల అధికారుల, ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.


అధికారులను నిలదీస్తున్న కూరెళ్ల సర్పంచ్ రమేష్

## పేదలకు వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
### ఎంపిపి మాణిక్యరెడ్డి

**చిన్నకోడూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా సిఎం కెసిఆర్, మంత్రి హరీష్ రావు ముందుకు సాగుతున్నారని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అన్నారు. గురు వారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎన్‌సీడిఅర్ ప్రోగ్రామం కింద బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు సహకారంతో రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలె అందించడానికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. మంత్రి హరీష్‌రావు సహకారంతో మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి ఉచితంగా అపరేషన్ చేయించడం జరుగు తుందన్నారు. సమావేశంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కాముని ఉమేష్‌చంద్ర, బిఅర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, ఎంపిటిసి పానుగంటి శారదారమేష్, సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్, డాక్టర్లు సరిత, షాకీర్, ఎఎన్ఎంలు, అశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కట్కూర్ ప్రాథమిక పాఠశాలలో ఆర్వీఎం మెగా వైద్యశిబిరం

**అక్కన్నపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలం కట్కూర్ గ్రామ ప్రాథమికపాఠశాలలో హెల్ప్‌ఫౌండేషన్ సహకారంతో గురువారం ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కట్కూర్ గ్రామ పరిసర ప్రాంతాలైన దుబ్బతండ, చాపతండ ప్రజలు చేరుకుని వైద్యశిబిరంలో చికిత్సల తో పాటు స్కానింగు, రక్తమూత్ర పరీక్షలు చేయించుకున్నారు. దాదాపు వైద్యశిబి రానికి 350 మందికి పైగా ప్రజలు హాజరై పరీక్షలు నిర్వహించుకున్నారు. పరీక్షలు నిర్వహించుకున్న ప్రజలకు ఉచితంగా మందుబిళ్లలు టానిక్కులు వైద్యశిబిరం వారు అందించారు. కార్యక్రమంలో ఎంపిపి మాలోతు లక్ష్మి భీలూ నాయక్, జడ్పీటిసి సభ్యురాలు భూక్య మంగశ్రీనివాస్, కట్కూర్ గ్రామ సర్పం చ్ జిల్లల అశోక్‌రెడ్డి, దుబ్బతండగ్రామ సర్పంచ్ మాలోతు రాజునాయక్, అక్క న్నపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెసరు సాంబరాజు, రైతు సమన్వయ సమితి సభ్యులు జిల్లల గాల్‌రెడ్డి, సిపిఎస్ చైర్మన్ పంజా రాజయ్య, వైస్‌చైర్మన్ భూపతి ముకుందరెడ్డి, ఉపాధ్యక్షురాలు శశికళ, పంచాయతీ కార్యదర్శి గుగులోతు మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 17న కొల్చారంలో ఉచిత వైద్య శిబిరం

**కొల్చారం, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని రష్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఈ నెల 17వ తేదీన కొల్చారంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఉచిత వైద్యశిబిరం ఇంచార్జులు రమేష్‌కుమార్, జాకోబ్‌ఆశీష్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12.30 గంటల వరకు నిర్వహించే ఈ శిబిరానికి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## సిఎం సహాయ నిధి పేదలకు వరం
### -రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

**కొల్చారం, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం జెడ్పీటీసీ సభ్యురాలు ముత్యంగారి మేఘమాల సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో వరిగుంతం గ్రామానికి చెందిన గోష్కి మరియమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుంటే విషయాన్ని సునితా లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 25 వేల రూపాయల చెక్కును హైదరాబాద్‌లోని మహిళా కమిషన్ కార్యాలయంలో ఆమె చాంబర్‌లో లబ్ధిదారుకు అందజేసినట్లు సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బాధి తురాలు మాట్లాడుతూ చెక్కును మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి : ఎంఇవో

**నర్సాపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంఇఓ బుచ్యానాయక్ పేర్కొన్నారు. గురువారం నారాయణపూర్‌లో గల బాలికల హాస్టల్, ఆశ్రమ పాఠశాలను (టిటిడబ్ల్యూఆర్ఎస్) పాఠశాలను ఆయన సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను భోజనం ఎలా పెడుతున్నారని తదితర విషయాలను వారిని అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థుల కు ప్రత్యేక తరగతులను తీసుకుంటున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అంతేగాక ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. అనంత రం ఎంఇఓ బుచ్యానాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి రోజు మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుం టామని ఆయన హెచ్చరించారు. అంతేగాక 10వ తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాలి కల హాస్టల్, పాఠశాల(టిటిడబ్ల్యూఆర్ఎస్) ప్రిన్సిపాల్ మమత, సిఆర్‌పి విశ్వ కాంత్ తదితరులు పాల్గొన్నారు.


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఇఓ బుచ్యానాయక్ తదితరులు


ముందస్తు నోటీస్ అందజేస్తున్న మున్సిపల్ అధికారులు

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే జరిమానాలు
### మున్సిపల్ కమిషనర్ విద్యాధర్

**గజ్వేల్, డిసెంబర్ 15 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడినట్లయితే భారీగా జరిమానాలు విధించ నున్నట్లు మున్సిపల్ కమిషనర్ విద్యాధర్ తెలిపారు. భారత ప్రభుత్వం పర్యా వరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ జిఎస్ఆర్ 571(బి) ఆగస్టు 2021 నోటిఫికేషన్ ప్రకారం 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్న వస్తువులు ఈనెల 31 నుండి మున్సిపల్ పరిధిలో పూర్తిగా నిషేదించను న్నట్లు పేర్కొన్నారు. ఉత్పత్తి యూనిట్లు, స్టాకిస్టులు, రిటైలర్ దుకాణదారులు, ఇ-కామర్స్ కంపెనీలు, వీధి వ్యాపారులు, వాణిజ్య సంస్థలు అన్నింటికి ముందస్తుగా తెలియజేయడానికి నోటీసులు జారీచేసినట్లు తెలిపారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ప్లాస్టిక్‌ను వాడినా, విక్రయించినా మున్సిపల్ కమిష నర్ ఏర్పాటుచేసిన టాస్క్ ఫోర్స్ ద్వారా భారీ జరిమానా విధించబడుతుందని అన్నారు. నిషేదిత వస్తువుల విక్రయాలు మరియు వినియోగంపై ఫిర్యాదు లను స్వీకరించడానికి హెల్ప్ లైన్ నెం.9133060111 అందుబాటులో ఉంచబడినదని పేర్కొన్నారు. అందులోభాగంగా గురువారం పట్టణంలోని వి-మార్ట్ తో పాటు పలు దుకాణ సముదాయాలకు నోటీసులు అందజేసినట్లు తెలిపారు.

### నాయిని జలాల్‌పూర్‌లో ఉచిత వైద్య శిబిరం

**కొల్చారం, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాయిని జలాల్ పూర్ గ్రామంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో గురువారం హైదరాబాద్ సూరారం మల్లారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వ హించి ఉచితంగా మందులను అందజేసినట్లు డాక్టర్లు సాయికృష్ణ, సుబ్ర మణ్యం, నాజర్, నాగప్పలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి క్రరె లచ్చయ్య, నర్సులు అరుణ, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మెదక్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** నేడు(శుక్రవారం) చిన్నశంకరంపేట పట్టణంతో పాటు వివిధ విద్యుత్ ఉప కేంద్రాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఆ శాఖ ఏఈ సతీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సూరారం, ధర్పల్లి, మడూర్, శాలీపేట, చిన్నశంకరంపేట గ్రామాల లోని విద్యుత్ ఉప కేంద్ర పరిధిలోని గ్రామాలకు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగ దారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

## చిన్నారుల ఆరోగ్యం మెరుగు కోసం సర్వే...
### ఐసిడిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మౌనిక

**రామాయంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** చిన్నారుల ఆరోగ్యం మెరుగుకోసం అంగన్‌వాడి సెంటర్లలోని చిన్నారుల గ్రోత్ మేజర్మెంట్ సర్వే నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మౌనిక అన్నారు. గురువారం నాడు రామాయంపేట మున్సిపల్ పరిధిలోని 2, 7 అంగన్‌వాడి కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర బృందం తనిఖీ చేసింది. అంగన్‌వాడి కేంద్రంలో పిల్లల ఎత్తు, బరువును తనిఖీ చేశారు. అంగన్‌వాడి కేంద్రాలలో రికార్డులను పరిశీలించారు. పిల్లలకు పెడుతున్న భోజనం, రిజిస్టర్స్, గర్భవతులు, బాలింతలకు అందిస్తున్న సేవలు తదితర విషయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల బరువు, శారీరక వృద్ధి వంటి విషయాలను పరిశీలించి సీటిఓ ఆప్‌లో అప్లోడ్ చేస్తామని తెలిపారు. ఎదుగు తున్న చిన్నారుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఈ సర్వే ఉపయోగపడు తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ జిల్లా అసిస్టెంట్ మహేష్ రామవత్, బ్లాక్ కో ఆర్డినేటర్స్ అన్నారం చౌహాన్, శోభారాణి, గ్రేడ్‌వన్ సూపర్‌వైజర్ కే. జయంతితో పాటు పలువురు ఉన్నారు.


చిన్నారిని పరీక్షిస్తున్న దృశ్యం


సంఘాలతో ముచ్చటిస్తున్న గడిపె మల్లేష్

## గ్రామీణ కళాకారులను రక్షించుకోవాలి
### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్

**హుస్నాబాద్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** చిన్ననాటి నుండి కళల పట్ల మక్కువతో కాలికి గజ్జెకట్టి ప్రజాసమస్యల్లో చైతన్యం రగిల్చేందుకు తల మునకలవుతున్న గ్రామీణ కళాకారులను రక్షించుకోవాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని సిపిఐ రాష్ట్రసమితిసభ్యులు గడిపె మల్లేష్ విజ్ఞప్తి చేశారు. ఈ నేపధ్యంలో అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామానికి చెందిన కళాకారుడు కొమ్ముల రాజు బుధవారం మృతి చెంది అందరిని శోక సంద్రంలోకి నెట్టాడని ఆవేదన వ్యక్తం చేశారు. కొమ్ముల రాజు ప్రజా చైతన్యం కోసం అనేక జానపద, టివి, పల్లెసుద్దులు, రేడియో జానపద కళాకారుడని కొనియాడారు. గ్రామీణ కళాకారులను ఆదుకునేందుకు ప్రభు త్వం చేయూతనివావలని మల్లేష్ వేడుకున్నారు.

**కొమ్ముల రాజు మృతి సిపిఐకి తీరని లోటు ....**

**అక్కన్నపేట, డిసెంబరు 15, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలం గౌర వెల్లి గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు గ్రామీణ కళాకారుడు కొమ్ముల రాజయ్య మృతి సిపిఐ పార్టీకి తీరనిలోటు అని గౌరవెల్లి గ్రామ ఉపసర్పంచ్ సిపిఐ మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ ఆవేదన చెందారు. రాజు మృతి తమని ఎంతో కలిచివేసిందని అంటూ ఘననివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ కొమ్ముల పర్శరాములు, సిపిఐ నాయ కులు చిట్యాల కొమురయ్య, కొమ్ముల శ్రీనివాస్, ఎండి అంకూష్, పోచయ్య, బిక్షపతి, యాదయ్య, మొగిళి, రత్నం, ఎల్లయ్య, రాజయ్య, వెంకటస్వామి ఉన్నారు.

### పంచాయతీ కార్యదర్శులకు సన్మానం


బస్వాపూర్ కార్యదర్శిని సన్మానిస్తున్న ఎపిడి కౌసల్యాదేవి

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 15 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పలు గ్రామాల్లో పనిచేస్తున్న పంచాయతీకార్యదర్శుల ఉత్తమ పనితీరును గుర్తించి వారిని ఎపిడి కౌసల్యాదేవి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ జగదేవ్‌పూర్‌లో నిర్వహించిన ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదికలో చిన్నకిష్టాపూర్, బస్వాపూర్, ఇటిక్యాల, చాట్లపల్లి, రామ చంద్రాపూర్ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో మంచి సేవలు అందించినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వీరు కరోనా సమయంలోనూ ప్రజలకు సేవలు అందించారని, హరితహారంలో నాటిన మొక్కలను రక్షించ డంలో ప్రధాన పాత్ర పోషించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వారిని అభినందిస్తూ శాలువాలతో సన్మానించినట్లు పేర్కొన్నారు. సన్మానం పొం దిన చిన్నకిష్టాపూర్ కార్యదర్శి ప్రవీణ్, బస్వాపూర్ కార్యదర్శి ప్రశాంత్, ఇటి క్యాల కార్యదర్శి సత్యనారాయణ, చాట్లపల్లి పంచాయతీ కార్యదర్శి సాయి కుమార్, రామచంద్రాపూర్ కార్యదర్శి నాగరాజులు ఉన్నారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ డిఆర్‌డిఏ, ఎంపిపి బాలేషంగౌడ్, జెడ్‌పిటిసి సుధా కర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఎక్బాల్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్, ఎంపిడిఓ శ్రీనివా స్‌వర్మ, ఎపిడి సతీష్, ఎపిఓ లక్ష్మి, సామాజిక తనిఖీ బృందం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### విప్లవాత్మకమైన సేవలను అందించడమే లక్ష్యం

నాగారం డిసెంబర్15, ప్రభాతవార్త : సుప్రసిద్ధ టెలికమ్యూనికేషన్స్ సేవల ప్రదాత భారతీ ఎయిర్‌టెల్ తమ విప్లవాత్మక 5జీ సేవలను నగరంలో ప్రారం భించినట్లు వెల్లడించింది. తొలుత ఈ సేవలను నగరంలోని కీలక ప్రాంతాలతో పాటుగా మెట్రో రైల్, రైల్వే స్టేషన్స్, బస్ టర్మినల్ వంటి రవాణా కేంద్రాలలో ఈ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చారు. హైదరాబాదీలు ఇప్పుడు అల్ట్రా ఫాస్ట్ 5జీ కనెక్టివిటీని హైదరాబాద్ మెట్రో రైల్‌లో ప్రయాణ సమయంలో కూ డా ఆస్వాధించవచ్చు ఎయిర్‌టెల్ 5జీ సేవలను ప్రయాణికులు ఇప్పుడు రైల్వే స్టేషన్లతో పాటుగా పలు ప్రాంతాల్లోను ఆస్వాదించవచ్చు. ఎయిర్‌టెల్ తమ నెట్ వర్క్‌ను మరింతగా విస్తరించడానికి కృషి చేస్తోంది. త్వరలోనే నగర్ వ్యాప్తంగా ఈ సేవలను విస్తరించనుంది.

## విద్యార్థులకు టై, బెల్టులు అందజేత

**బెజ్జంకి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రాథమిక విద్యే మూలమని ఎస్ఐ నరేష్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బోనగిరి రాజేందర్ సహకారంతో గుర్తింపు కార్డు లు, బెల్టు, టైలను సర్పంచ్ దా వ్యవనపల్లి మంజులతో కలిసి అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల చదువుపై తల్లిదం డ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు గుర్తింపు కార్డులు, బెల్టులను అందజేసేందుకు సహకరించిన బోనగిరి రాజేందర్‌ను అభినందిం చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకరాచారి, విశ్రాంత ప్రధానోపాధ్యాయు లు సూర్యప్రకాష్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

### నాగారంలో మహిళా గ్రూపు లీడర్‌కు బెదిరింపులు
#### -హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

**హుస్నాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండలం నాగారం గ్రామంలో తాను లవకుశ అనే స్వశక్తి గ్రూపు సభ్యురాలుగా చేరి నేనే సంఘం డబ్బులు చెల్లించేందుకు గ్రూపు లీడర్ పొన్నాల రేణుక ఇంటికి వెళ్ళి తన చిట్టిడబ్బులు ఎంత అని అడగడంతో నాకు తెలియదు నీవు ఎక్కడైనా కట్టుకోమని చెబుతూ రేణుక మరియు సిఏ ఎలవేని భారతి నన్ను ఇష్టారాజ్యంగా బూతులు తిడుతూ హత్యాయత్నం చేశారని గ్రూపు సభ్యురా లు గాజుల సుజాత గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ విషయంపై గాజుల సుజాత మనోవేదనకు గురై తనను కిచపరిచేలా బండ బూతులు తిడుతూ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించిన ఎలవేని భారత మ్మ, పొన్నాల రేణుకలపై చట్టారీత్యా చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని గాజుల సుజాత మొరపెట్టుకుంటోంది.

## బిఆర్ఎస్‌ను పటిష్టం చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి : లింగాని

అడ్డగుట్ట, డిసెంబర్ 15 ప్రభాతవార్త: దేశంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, అందు వల్ల నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, సికింద్రాబాద్ అసెంబ్లీ పరి శీలకులు జలంధర్ రెడ్డి, సుందర్, అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్‌లు పిలుపునిచ్చారు. గురువారం అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన బిఅర్ఎస్‌ను డివిజన్ కార్యకర్తల సమావేశానికి వారు ముఖ్య అతిథు లుగా హాజరై ప్రసంగించారు. బిజెపి ప్రభుత్వంలో నిత్యవసర సరుకులు అకాశాన్ని అంటే విధంగా పెరుగుతున్నాయన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నక్క మధు, వై.సత్తయ్య గౌడ్, పెండెం మనోహర్, పొన్నాల రాజు, ఎల్లయ్య, కైరం కొండ యాదగిరి, వసంత, వద్దూరి రవి, గౌస్, నర్సింగ్, మహ్మద్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### వినియోగదారులకు సురక్షితమైన భద్రతను అందిస్తుంది

నాగారం డిసెంబర్15, ప్రభాతవార్త : ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ సర్వీస్‌లలో వాట్సప్ పరిశ్రమలో అగ్రగామిగా ఉంటూ 2022లో వినియోగ దారుల గోప్యత మరియు భద్రత కోసం పలు కీలకమైన ఫిచర్‌లను ప్రారంభించ డం ద్వారా ఉత్పత్తి ఆవిష్కరణను మరింత ఉన్నతీకరించేందుకు శ్రమిస్తూ వ స్తోంది. రక్షణ కవచాలతో నిర్మించిన వాట్సప్, సందేశాలు పంపిస్తున్నప్పుడు, వారి డిజిటల్ శ్రేయస్సును కాపాడుతూ వినియోగదారులకు వారి సంభాషణలపై గోప్యతను నియంత్రణను అందిస్తుంది. వాట్సప్ 2022లో ప్రారంభించిన టాప్ 6 భద్రత గోప్యతా ఫీచర్లు ఇక్కడ ఉన్నాయని ఇవి వినియోగదారులకు సుర క్షతకు మరింత భద్రతను అందిస్తుంది.

# బిసి-ఏ కులాల హక్కులకై ఐక్యంగా ఉద్యమిద్దాం
### బిసి-ఏ గ్రూపు పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 15 (ప్రభాతవార్త):** బిసి-ఏ గ్రూపు కులాల హక్కుల సాధనకై, వాటి పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమిద్దామని బిసి-ఏ గ్రూపు పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచ మల్ల ఎల్లేష్ అన్నారు. గురువారం మండల కేంద్రం లోని ఆర్ అండ్ బి అతిథిగృహం వద్ద బిసి-ఏ గ్రూపు కులాలకు సంబంధించిన ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బిసి-ఏ గ్రూపు కులాల హక్కులను కాలరాసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ఆ ప్రయత్నంలో రాష్ట్రం లోని అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లను బిసి-ఏ గ్రూపులో కలిపే ప్రయత్నం జరుగుతుం దని, దీంతో బిసి-ఏ గ్రూపు కులాలకు భవిష్యత్తులో అన్ని రంగాల్లో తీరని అన్యాయం జరుగుతుందని, మన హక్కులను సాధించుకునేందుకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో బిసి-ఏ గ్రూపు కులాల నాయకులు, పూసల సంఘం నాయకులు పన్నీరు సత్తయ్య, రామ చంద్రం, సారయ్య, మురళి, గడ వంశీయ సంఘం నాయకులు కంసాని నర్సింలు, యాదగిరి, కృష్ణ, వడ్డెర సంఘం నాయకులు ఉపేం దర్, రాజు, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు సిరిసిల్ల బాల్‌రాజ్, రజక సంఘం నాయకులు అక్కారం నర్సింలు, రాచకొండ బాల్‌నర్సయ్య, వడ్లకొండ శ్రీనివాస్, జూపల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.


ఐక్యతను చూపుతున్న బిసి-ఏ గ్రూపు కులాల నాయకులు

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా సాయి కుమార్

**నందిగామ డిసెంబర్15,ప్రభాతవార్త :**
నందిగామ మండల ఎమ్మార్పిఎస్ నూతన అధ్యక్షుడిగా రంగాపూర్ గ్రామానికి చెందిన కర్మూరి సాయి కుమార్ ఎగగ్రీవంగా నియమితులైయ్యారు.ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ పెంటనోళ్ల నర్సింహ్మా మండల కమిటీని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.నూతనంగా ఎన్నికైన కర్మూరి సాయి మాట్లాడుతూ...మండలంలో ఎమ్మార్పిఎస్,ఎంఎస్‌పిలను బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.తనపై నమ్మకంతో విశ్వాసంతో ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఎంఎస్‌పి వ్యవస్థాపకులు,ఎమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షుడు మంద క్రిష్ణ మాదిగకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు చెన్నగళ్ల అశోక్,ఎమ్మార్పిఎస్ నాయకులు రాంచెంద్రయ్య, చెంద్రయ్య,నానగారి అంజయ్య,రాములు,లక్ష్మయ్య,మల్లేష్, శ్రీను, రమేష్, మహేందర్,సంజీవ,వెంకటేష్,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## తమ్ముడూ ఎలా ఉన్నావ్

**-ఎమ్మార్పీఎస్ నేతను పరామర్శించిన మందక్రిష్ణ మాదిగ**

**నందిగామ డిసెంబర్15,ప్రభాతవార్త :**
ఎమ్మార్పిఎస్ సీనియర్ నేత పెంటనోళ్ల రవి కుమార్‌ను గురువారం మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందక్రిష్ణ మాదిగ ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. తమ్ముడూ ఎలా ఉన్నావ్ మీ నాన్న చనిపోయాడని ఆలస్యంగా తెలిసింది.సకాలంలో సమాచారం అంది ఉంటే వచ్చి పోయే వాడినని తెలిపారు.ఎమ్మార్పిఎస్ జాతీయ నేత క్రిష్ణ ఫోన్‌లో మాట్లాడుతుండటంతో రవి కుమార్ విషాదంలోకి వెళ్లి గద్గద స్వరంతో శోక తప్త హృదయంతో బదులిచ్చారు.మీ కుటుంబ సభ్యులందరూ నన్ను క్షమించాలి ఆధైర్యపడోద్దు అండగా మెమంతా ఉంటామని ధైర్యం చెప్పి ఓదార్చారు. త్వరలో బెంగుళూరు వెళ్తున్నామని,ఆ సమయంలో ఇంటికి వచ్చి వెళ్తామని హామి ఇచ్చిన్నట్లు రవి కుమార్ పేర్కొన్నారు.

## లక్ష్మాపూర్ పెద్ద చెరువు నుంచి పంటలకు సాగునీరు విడుదల


లక్ష్మాపూర్ పెద్ద చెరువు వద్ద తూం నుంచి నీటిని పంటల కోసం విడుదల చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 15, ప్రభాతవార్త**
లక్ష్మాపూర్ పెద్ద చెరువు నుంచి పంటల కోసం సాగునీటిని తూం నుంచి విడుదలకు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొని శ్రీకారం చుట్టారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ పెద్ద చెరువు వద్ద గల తూం నుంచి నీటిని పంటల కోసం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, లక్ష్మాపూర్ సర్పంచు సింగం అంజనేయులు, రైతుబంధు కన్వీనర్ శ్యామల, మండల బీఆర్ఎస్ వైస్‌ప్రసిడెంట్ వైఎస్‌గౌడ్, గ్రామ అధ్యక్షులు గోపాల్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌చారి, గ్రామ వార్డుసభ్యులు సత్యనారాయణ, డి.సురేశ్, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని చాటుకున్న బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ శేఖర్‌రెడ్డి

**యాచారం, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** మండలంలో పలువురికి సహాయ సహకారాలు, ఆర్థిక సహాయాలు అందిస్తూ దాతృత్వాన్ని చాటుకుంటున్న బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ శేఖర్‌రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన పోలోజు కరుణాకర్ వివాహానికి గాను గురువారం రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి పేదింటికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న శేఖర్‌రెడ్డి


**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RANGA REDDY DISTRICT; T.S. DISPUTE.NO: 665 OF 2022.**

BETWEEN:
**M/s. SHRIRAM CHITS (INDIA) PRIVATE LIMITED.,** L.B.Nagar Branch, Rep by it's Senior Manager cum GPA Holder. .....**DISPUTANT**

AND

1. **Mrs. D.Sandhya Rani,** W/o. D. Veeranjaneyulu, Aged about 30 Years, R/o. Plot.No:132, Flat No:103, Sri Raghavendranilayam, KLR Vijaya Nagar, Near Shivalayam,Medchal, K.V. Ranga Reddy District, PIN:501401, Telangana State, Occ: Manpower Supply Services.
2. **Mr. D.Veeranjaneyulu,** S/o. D. Nageswara Rao, Aged about 36 Years, R/o. Plot.No: 132,Flat No:103, Sri Raghavendranilayam, KLR Vijaya Nagar, Near Shivalayam, Medchal, K.V.Ranga Reddy District, PIN:501401, Telangana State, Occ: Business, Loyal Security Services.
3. **Mr. Oduru Surendra,** S/o. O.Dasaiah, Aged about 43 Years, R/o. Plot.No: 1024/Part, NJR-KLR Nagar, Medchal, K.V.Ranga Reddy District, PIN: 501401, Telangana State,Occ: Business,M/s. OSR Enterprises, No:9-4/3, Near Santoshi Matha Temple, Medchal, PIN: 501401.
4. **Mr. G. Eashwar Rao,** S/o. G. Seetannaidu, Aged about 39 Years, R/o. Plot.No:1024/Part,NJR-KLR Nagar, Medchal, K.V.Ranga Reddy District, PIN:501401, Occ: Executive, EMP Code: TP 1470,O/o. Time Technoplast Ltd, Survey No:787/3&4, Kistapur Village, Near Ravaikol Chaurastha, Shameerpet Road, Medchal Mandal & District, Hyderabad, PIN:501401.T.S.
5. **Mr. K. Rama Krishna Naidu,** S/o. K. Rami Naidu, Aged about 44 Years, R/o. Plot.No: 132, Flat No: 201, Sri Raghavendranilayam, KLR Vijaya Nagar, Near Shivalayam, Medchal, K.V.Ranga Reddy District, PIN:501401,Telangana State, Occ: Associate Manager-Mech, Code: 000154, O/o.Gayatri Projects Ltd, Medchal, Central Work Shop, No:106 & 107, Uma Nagar, Medchal K.V.Ranga Reddy District, PIN: 501401,Telangana State. ....**Opponents**

Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 7,52,900-00 (Seven lakh fifty two thousand nine hundred only) and the same is posted to Date: 07-02-2023 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator R.R.DISTRICT (WEST) IInd Floor, Sony Complex,2nd floor,Prashanth Nagar,I.E., Kukatpally, Hyderabad-500072.AT: RANGA REDDY (DIST),At 12-00 A.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator, on that day the case will be heard and decided exparte.

(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
**M.Shiva Shekar.**
**M.Chandra Shekar.**
**Advocates**
**SHRIRAM CHITS (INDIA) PRIVATE LIMITED,**
Vikarabad Branch, Hyderabad.



**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY.DISTRICT; T.S. DISPUTE.NO: 666 OF 2022.**

BETWEEN:
**M/s. SHRIRAM CHITS (INDIA) PRIVATE LIMITED.,** Vikarabad Branch, Rep by it's Manager cum GPA Holder. ...**DISPUTANT**

AND

1. **Mr. V. Narsimhulu,** S/o. Bhimappa, Aged about 70 Years, R/o. H.No: 17-136/39,Indira Nagar, Kodangal, Mehabub Nagar, PIN:509338, Telangana State, Occ: Business, Kiranashop.
2. **Mr. K. Sainath,** S/o. K.Magulappa, Aged about 40 Years, R/o. H.No: 17-136/17/C, Indira Nagar, Kodangal, Mehabub Nagar, PIN: 509338, Telangana State,Occ:Junior Lecturer, EMP Code: 17 32605, O/o.Government Junior Collage, Pargi, Vikarabad District, Telangana State.
3. **Mr. S. Subhash,** S/o.Basappa, Aged about 39 Years, R/o.H.No:1-162/A, Gandhinagar, Kodan gal,Mehabub Nagar, PIN: 509338,Telangana State, Occ: Office Subordinate (Attender), EMP Code: 1750294, O/o. Mandal Parshad Development Office, Kodangal, Vikarabad District.
4. **Mr. G. Dastappa,** S/o. Mogulappa, Aged about 42 Years, R/o. H.No:4-461, Gadhi Nagar, Kodan gal,Mehabub Nagar, PIN:509338,Telangana State, Occ: Sweeper, EMP Code: 1750296,O/o. Mandal Parshad Development Office, Kodangal,Vikarabad District.
5. **Mr. V. Bheemaraju,** S/o. Narsimhulu, Aged about 31 Years, R/o.H.No:17-136/39, Indira Nagar, Kodangal, Mehabub Nagar, PIN: 509338, Telangana State,Occ:Brik Business& Kirana Shop.
6. **Mrs. V.Laxmama,** W/o. Narsimhulu, Aged about 64 Years, R/o. H.No: 17-136/39, Indira Nagar, Kodangal, Mehabub Nagar, PIN: 509338, Telangana State, Occ: House Wife. .....**Opponents**

Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 7,72,151-00 (Seven lakh seventy two thousand one hundred and fifty one only) and the same is posted to Date: 07-02-2023 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator R.R.DISTRICT (WEST) IInd Floor, Sony Complex,2nd floor, Prashanth Nagar, I.E., Kukatpally, Hyderabad-500072. AT: RANGA REDDY (DIST), At 12-00 A.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator, on that day the case will be heard and decided exparte.

(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
**M.Shiva Shekar.**
**M.Chandra Shekar.**
**Advocates**
**SHRIRAM CHITS (INDIA) PRIVATE LIMITED,**
Vikarabad Branch, Hyderabad.



**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635, Mail ID- rm.secunderabad@indiaseeds.com

**E-TENDER NOTICE FOR CIVIL WORK**

E-Tender are invited under Two Bid system **"FOR CONSTRUCTION OF COMPOUND WALL AT AREA OFFICE, NSC, LALAGUDA."** The Bid may be seen and downloaded from NSC website www.indiaseeds.com or https://indiaseeds.enivida.com. The last date & time for submission of Bids is **02.01.2023 at 15.00 Hrs and Technical Bid will be opened on same day at 15.30 Hrs.** The detailed terms and conditions can be seen from tender documents.
Any changes will be placed only on **NSC web-site.**

**No. Engg 12(01)/Civil-LLG)/NSC: HYD/22-23/02** (A Britto)
**Date: 15.12.2022** Regional Manager


# జాతీయ రాజకీయాలలో బిఆర్ఎస్ ప్రధాన భూమిక

## -ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి


మేడిగడ్డ వాసికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, డిసెంబర్15, ప్రభాతవార్త:**
రానున్న రోజులలో బిఆర్ఎస్ పార్టీ జాతీయ రాజకీయాలలో ప్రధాన భూమిక పాత్ర పోషిస్తుందని అధికార పార్టీ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ పార్టీని దేశ ప్రజలు స్వాగతిస్తున్నారని తెలంగాణలో జరిగిన అభివృద్ధిని ప్రామాణికంగా తీసుకుని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన సూచించారు. అన్ని రంగాలలో దేశం పురోగతి సాధించాలంటే ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. దేశంలో అనేక సమస్యలు వెంటాడుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ప్రజలు ప్రత్యామ్నయం కోసం ఎదురుచూస్తున్నారని అది బిఆర్ఎస్ పార్టీ కేంద్ర బిందువుగా మారబోతుందని ఎమ్మెల్సీ ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం నగరంలోని ఆయన నివాసంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండాకు చెందిన పాండు కుమారుడు అభినవ్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి రూ.26వేలు, కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామానికి చెందిన రజితకు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన 1.50లక్షల విలువ గల ఎల్‌ఓసి చెక్కును ఎమ్మెల్సీ అందజేశారు. ఈసందర్భంగా ఆయన బిఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు రాణింపుపై ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆమనగల్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేనావత్ విజయ్, గాంస్యనాయక్, కల్వకుర్తి మండల నేతలు వెంకట్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, అంజన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయాలి : అంజయ్య


మహాసభల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**యాచారం, డిసెంబర్ 15 ప్రభాతవార్త**
ఈ నెల 29, 30, 31 తేదీలలో ఖమ్మం జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందన్నారు. పేదలకు పట్టెడన్నం పెడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మండలంలో భూ సమస్యలు పరిష్కారం కాకుండా కోకొల్లలుగా ఉన్నాయని, వాటిని పరిష్కారం చేయాలన్నారు. మండలంలోని సింగారం, తాటిపర్తి, కుర్మిద్ద, నంది వనపర్తి గ్రామాలకు చెందిన 500 మంది రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న 1400 ఎకరాల భూమి సాగు చేసుకుంటున్న భూములకు వెంటనే పట్టా పుస్తకాలు ఇవ్వాలన్నారు. ఇంటి స్థలం ఉన్న వారికి డబుల్ బెడ్ రూమ్ కోసం ప్రభుత్వం ఇస్తున్న రూ. 3 లక్షలు కాకుండా రూ. 5 లక్షలు మంజూరు చేయాలని, లబ్దిదారుల ధరఖాస్తులు గ్రామ సభల ద్వారా పారదర్శకంగా తీసుకోవాలన్నారు. ఇళ్ల స్థలాలు లేని వారందరికీ గతంలో ఎర్రజెండా నాయకత్వంలో గుడిసెలు వేసిన స్థలాలకు సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూములకు ధరణిలో కొత్త పుస్తకాలు ఇవ్వాలని, బాండెడ్ లేబర్‌కు కొత్త పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని, పట్టా భూములకు, భూదాన భూములను, సీలింగ్ భూములని తప్పులు పడినందున సరిచేసి వెంటనే పట్టా పుస్తకాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం పేదలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని పరిష్కారం చేయాలని లేకపోతే మహాసభల అనంతరం సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్దమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా కమిటీ సభ్యులు కందుల శ్రీరాములు, రవి, లాలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కానిస్టేబుల్ కుటుంబానికి పలువురు ఆర్థికంగా చేయూత



అలియాబాద్ చౌరస్తా వద్ద గల ఫిస్తా హౌజ్ యాజమాన్యం వారు పోలీస్ బాధిత కుటుంబానికి 50వేల రూపాయలు ఆర్థిక సహాయంను సిఐ సుధీర్‌కుమార్‌కు అందజేసిన దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 15, ప్రభాతవార్త**
ఇటీవల విధి నిర్వాహణలో ఉన్న శామీర్‌పేట పోలీస్ కానిస్టేబుల్ షరీఫ్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందటంతో బాధిత కుటుంబాన్ని ఆదుకోవ టానికి పలువురు ఆర్థికంగ చేయూత నందించటానికి ముందుకు వస్తు న్నారు. గురువారం రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి శామీర్‌పేట మండలాన్ని పర్యటించారు. అలియాబాద్ చౌరస్తా వద్ద గల ఫిస్తా హౌజ్ యాజమా న్యం వారిని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పోలీస్ కానిస్టే బుల్ షరీఫ్ బాధిత కుటుంబానికి 50వేల రూపాయలు ఇవ్వాలని మంత్రి మల్లారెడ్డి సూచించటంతో వెంటనే ఫిస్తా హౌజ్ వారు స్పందించి శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు విచ్చేసి మృతిచెందిన పోలీస్ కానిస్టేబుల్ షరీఫ్ బాధిత కుటుంబాన్ని ఆర్థికంగ ఆదుకోవటానికి శామీర్‌పేట సిఐ సుధీర్‌కుమార్‌కు 50వేల రూపాయలు అందజేశారు. విధి నిర్వాహణ లో ఉండి రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతిచెందటంతో బాధిత కు టుంబాన్ని ఆదుకోవటానికి పలువురు దాతలు ముందుకు వచ్చి ప్రతి రో జు కొందరు ఆర్థికంగ చేయూత నందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సుధీర్‌కుమార్‌తో పాటు ఎస్ఐలు రవికుమార్, మునీందర్, కాని స్టేబుల్ విద్యాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంగ్రామయాత్ర ముగింపులో ఎంపిపి


బిజెపి రాష్ట్రశాఖ అధ్యక్షులు బండి సంజయ్ పాదయాత్రలో పాల్గొన్న ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**
బిజెపి రాష్ట్రశాఖ అధ్యక్షులు-ఎంపీ బండి సంజయ్‌కుమార్ గత నెల 28 నుంచి నిర్వహించిన ఐదో విడత ప్రజా సంగ్రామ యాత్ర గురువారం ముగిసింది. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి కరీంనగర్‌కు వెళ్లి సంజయ్‌ని కలిపి ఆయనతో పాటు కొద్దిదూరం పాత్రయాత్ర చేశారు. యాత్ర ముగింపు సందర్భంగా కరీంనగర్‌లో జరిగిన బహిరంగసభలో బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి.నడ్డా హజరుకాగా ఎంపిపితో పాటు పలువురు ఘట్‌కేసర్ మండల నాయకులు పాల్గొన్నారు. మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, ఎదులాబాద్ వార్డుసభ్యులు బేలె సురేశ్, నాయకులు బసవ రాజుగౌడ్ తదితరులు ఉన్నారు.

## అర్హులందరూ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలి : రామకృష్ణారెడ్డి

**నార్సింగి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :**
అర్హులందరూ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం మణికొండ చిత్రపురి కాలనీలో కొనసాగుతున్న ఓటరు నమోదు కేంద్రాన్ని కౌన్సిలర్ వసంత్ చౌహాన్‌తో కలిసి రామకృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18.సంవత్సరాలు నిండిన యువతీ, యువకులంతా విధిగా ఓటరు నమోదు కేంద్రానికి వెళ్లి తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటరు కార్డులో ఏమైనా తప్పిదాలున్నా, ఆధార్ కార్డుకు అనుసంధానం చేయాలన్నా, చిరుమానామాలు మార్చుకోవాలన్నా ఇప్పుడు అధికారులు అవకాశం కల్పించారని, ఓటర్లందరూ ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రపంచంలోనే మన దేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, ఇందుకు మనమంతఆ గర్వించాలన్నారు. ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడమే ప్రజాస్వామ్యం మనకిచ్చిన వరమన్నారు. భవిష్యత్తు అంతా యువతరందేనని, యువత పెద్ద ఎత్తున ఓటు హక్కును పొంది, వచ్చే ఎన్నికల్లో తమకు ఇష్టమైన, అందుబాటులో ఉండే నాయకుడిని ఓటు వేసి ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోవాలని రామకృష్ణారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సురేఖ గౌడ్, భవాని, కవిత గౌడ్, విజయలక్ష్మీ, చెరుకూరి బాలాజి తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో బొడ్రాయి పండుగకు అనూహ్య విరాళాలు


విరాళాలు అందజేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

**మేడ్చల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :**
మేడ్చల్‌లో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్ట ఉత్సవానికి పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీల నేతలు తమ వంతు సహాయంగా అనూహ్యంగా విరాళాలు సమర్పించారు. గురువారం నుంచి ఉత్సవాలు ప్రారంభం కాగ గత వారం రోజుల నుంచే విరాళాలు అందజేస్తున్నారు. మేడ్చల్ పట్టణానికి చెందిన బీజేపీ నాయకుడు రామన్నగారి శ్రీనివాస్‌గౌడ్ రూ 5 లక్షల 21 వేల విరాళాన్ని సమర్పించాడు. అదే విదంగా బీఆర్ఎస్ మేడ్చల్ మున్సిపల్ వర్కింగ్ ప్రసిడెంట్ రామస్వామి రూ. 1 లక్ష 16 వేలు, వార్డు కౌన్సిలర్లు నాగరాజు రూ. 50 వేలు, శ్రీనివాస్‌రెడ్డి రూ. వేలు, శివకుమార్ యాదవ్ రూ. 21 వేలు, భవాని రాఘవేందర్‌గౌడ్ రూ. 1 లక్ష, గౌడ సంఘం రూ. 1 లక్ష 50 వేలు, సీడ్ కంపనీ నిశాంత్ రూ. 1 లక్ష 21 వేలు,ఆగజాని రూ. 50 వేలు, కర్ణం పంతులు రూ. 23 వేలు, శ్రీనివాస్‌గౌడ్ రూ 21 వేలు, మాజీ వార్డు సభ్యుడు పుట్ట నర్సింహ రూ 21 వేలు, వంజరి సంఘం రూ 50 వేలు, పద్మశాలి సంఘం రూ 50 వేలు, లీలా ఆస్పత్రి రూ. 10 వేల విరాళాలు అందించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి డిసెంబర్15,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండలం చెన్నారం గ్రామపంచాయతీ పరిధిలో కందుకూరు మన్నెమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుతూ మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు.అనంతరం అంత్యక్రియల కొరకు ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలపురం శ్రీనివాస్ రెడ్డి మూడు వేల రూపాయలు ,చెన్నారం సర్పంఛ్ స్వప్న భాస్కర్ రెడ్డి,రూ.3వేలు, మొత్తం 60వేల రూపాయలను కుమారుడు ముఖేష్‌కు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి,వార్డు సభ్యుడు ఆర్.చందు,కో ఆప్షన్ సభ్యుడు ఎన్.చందు,బిఆర్ఎస్ కార్యకర్తలు కె.కృష్ణరెడ్డి,ఎం.జగన్ మోహన్ రెడ్డి,కె.గోపాల్ రెడ్డి,ఎస్.మల్లేష్,షేక్ అమీద్, షేక్ అల్లా జీ,జి.యాదగిరి,ఎస్.వెంకటయ్య, ఏ.శ్రీశైలం, రామచంద్రి, పర్వతాలు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధిలో రాణించడం శుభసూచికం

**- కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి**

**షాద్‌నగర్, డిసెంబర్ 15, (ప్రభాతవార్త) :** నేటి సమాజంలో యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా తమకు నచ్చిన రంగంలో ఉపాధిని సృష్టించుకుం టున్నారని, స్వయం ఉపాధిలో యువత రాణించడం చాలా శుభసూచికమని కేశం పేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి అన్నారు. గురువారం కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో యువకుడు సందీప్ లక్ష్మయ్య ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ సెంటర్ దుకాణాన్ని కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నేటి తరం యువత తమకు నచ్చిన రంగంలో విశేషంగా రాణిస్తున్నారని, ప్రతి ఒక్కరు ఏదో ఒక రంగంలో రాణిస్తేనే రాష్ట్రమైన, దేశమైన అభివృద్ధి చెందుతుం దని ఆమె అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా షాపును ప్రారంభించిన యువ కుడిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి తాండ్ర విష్ణువ ర్ధన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, ఫకీర్‌గౌడ్, కె. నర్సింలు, పి.శివయ్య, నారాయణ, నర్సింలు, శ్రీనుయాదయ్య, రవి, పర్వతాలు, జహంగీర్, సత్యం, రామస్వామి, చంద్రయ్య,శివ పాల్గొన్నారు.

## గ్రామస్తులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**-దామరగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా**

**చేవెళ్ళ, డిసెంబరు 15, ప్రభాతవార్త**
గ్రామస్తులు సేవ దృక్పదాలను అలవర్చుకోవాలని తమకు తోచినంత సహాయం చేయాలని దామరగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా సూచించారు. చేవెళ్ల మండల దిశ రిపోర్టర్ ఏర్పుల అనంద్ కుమారుడు పుట్టిన రోజును పురస్కరించుకుని గురువారం దామరగిద్ద గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లోని విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా దామరగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రానికి అవసరమైన సామాగ్రీలను అందించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. సెంటర్‌కు కుర్చీలను, అట వస్తువులతో పిల్లలు మానసిక శారీరక వికాసానికి దోహదపడుతాయన్నారు. చిన్నపిల్లలకు కావాల్సిన అట వస్తువులను అందించేందుకు తము సిద్దంగా ఉన్నామన్నారు.


దామరగిద్ద అంగన్‌వాడి సెంటర్‌కు అటవస్తువులను అందజేస్తున్న దామరగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా

## మాజీ సర్పంచ్ రామకృష్ణ రెడ్డికి ఘన నివాళి

**-గ్రామానికి, మండలానికి ఆయన సేవలు మరువలేనివి**

**-మాజీ మంత్రి పట్లోళ్ల మహేందర్ రెడ్డి, కేఎస్ రత్నం**



**మొయినాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :**
పెద్ద మంగళారం మాజి సర్పంచ్ రామకృష్ణ రెడ్డి సేవలు మరువలేనివని, ఆయనకు మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం పెద్దమంగళారం గ్రామంలో మాజీ సర్పంచ్ రామకృష్ణ రెడ్డి, దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళ్లులు అర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రామక్రిష్ణ రెడ్డి సర్పంచ్‌గా, మండల మాజి వైస్ ఎంపీపీగా ఆయన ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. ఆయన లేని లోటును తీర్చలేమని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరమార్శించారు, చేవెళ్ల మాజి శాసనసభ్యులు రత్నం మాట్లాడుతూ...ఆయన సేవలు చరస్మరణీయమని మంచి మనసున్నమనిషి అని, అందరిని తనవారిగా భావించి సమానత్వాని కోరిన మంచి వ్యక్తిత్వం కలిగిన ఆయన మన మధ్యలో లేకపోవడం ఎంతో బాధిస్తుందని, తన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మాజి జెడ్పిటీసి కొంపల్లి అనంత్‌రెడ్డి, కంజర్ల భాస్కర్, వివిధ పార్టీల రాజకీయ నాకులు, బంధువులు, శ్రేయేభిలాశులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 20న ఛలో కలెక్టరేట్

**-పేదలకు డబల్ బెడ్ రూమ్, ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి**

**-సిపిఐ మండల అధ్యక్షులు శ్రీనివాస్ పోస్టర్ రిలీజ్**



**మొయినాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :**
చలో కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయాలని సిపిఐ మండల అద్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోడ పత్రికను విడుదల చేశారు, గురువారం మొయినాబాద్ మండల చౌస్తాలో చలో కలెక్టరేట్ ముట్టడి గోడపత్రికను విడుదల చేశారు, ఈ సందర్భంగా సిపిఐ మండల అద్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ పోరాడి సాధింకున్న తెలంగాణలో ఉద్యమానికి ఊపిరిపోసిన పేద ప్రజల జీవితాలను అందకారంలోకి టీఆర్ఎస్ ప్రభుత్వం నెట్టివేసిందని అన్నారు, టీఆర్ఎస్ ప్రభుత్వం పేదల భూములను గుంజుకోని, కేవలం కేసీఆర్ కుటుంబం లక్షల కోట్లు కుడగట్టుకోని ఇష్టానుసారంగా రాజ్యామేలుతున్నారన్నారు, ముఖ్యమంత్రి ఏనాడు రాని ప్రగతిభవన్‌కు, వందల కోట్లతో మరమ్మత్తులుచేశారని, కాని పేదవాడికి కనీసం ఉండడానికి ఇళ్లులేక అవస్థలను పడుతున్న ప్రభుత్వానికి కనీసం చలనం లేదన్నారు, అరుహులైన పేదలకు వెంటనే డబుల్‌భేడ్‌రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలని, అరుహులైన పేదలకు ఇళ్లస్థలాలను కేటాయించి, ప్రభుత్వం ఇచ్చిన హమి 3 లక్షల రూపాలయు గృహనిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేస్తు ఈ నెల డిసెంబర్ 20న చలో కలెక్టర్ సదస్సును విజయవంత చేయాలన్నారు, సిపిఐ పోరాడుతున్న ఈ ఉద్యమానికి అన్నివర్గాల ప్రజలు మద్దతు తెలుపాలని కోరారు.కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లో అధ్యక్షుడు ఎండి జలీల్ మం ల అధ్యక్షుడు జె.శ్యామ్‌సుందర్, సిపిఐ నాయకులు పి. నర్సింలు, రాములు ప్రవీణ్, ఎండీ, అలీ, శ్రీలక్ష్మి, ఎండి.యూసుఫ్, పవన్ కుమార్, కె.రాములు పాల్గొన్నారు,

## అంబేడ్కర్ జీవిత చరిత్రపై అవగాహన పెంపొందించుకోవాలి


ఆమనగల్లులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న బహుజనులు

**ఆమనగల్లు, డిసెంబర్15, ప్రభాతవార్త:**
బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేడ్కర్ చేసిన కృషి ఎనలేనిదని అంబేడ్కర్ పూలే జ్ఞాన జాతర ప్రతినిధులు అన్నారు. అంబేడ్కర్ జీవిత చరిత్రపై అవగాహన పెంచుకోవడం ప్రతి భారతీయునిపై ఉందని వారు పేర్కొన్నారు. అంబేడ్కర్ పూలే జ్ఞాన జాతర ఆధ్వర్యంలో గురువారం అంబేడ్కర్ 66వ వర్దంతి ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈనెల 28న అంబేడ్కర్ వర్దంతి పురష్కరించుకుని జాతర కమిటీ ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణంలోని మానస గార్డేన్స్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. డా. బిఆర్. అంబేడ్కర్ జీవిత చరిత్రను సమాజానికి వివరించేందుకు అంబేడ్కర్ పూలే జ్ఞాన జారత ఆధ్వర్యంలో ఈసమావేశం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ఆమనగల్లు సిఐ జాల ఉపేందర్, బుదిష్ట సంజీవ, ప్రొఫెసర్ సుదర్శన్‌లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు వారు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరించిన వారిలో సుధాకర్, పాపిశెట్టి రాము, వర్కాల శేఖర్, డేవిడ్, కొప్పు యాదయ్య, పరమేశ్, భీమయ్య, నవీన్‌చంద్రగౌడ్, నరసింహ, కృష్ణయ్య, మహేశ్, మీసాల అంజయ్య, చెదురువల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్‌వల్లభాయ్ పటేల్ సేవల చిరస్మరణీయం

**-బిజెపి చేవెళ్ల మండల కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి**

**చేవెళ్ళ, డిసెంబరు 15, ప్రభాతవార్త**
భారత దేశానికి సర్దార్‌వల్ల బాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని బిజెపి చేవెళ్ల మండల కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి అన్నారు. గురువారం సర్దార్‌వల్లభాయ్ పటేల్ వర్దంతిని పుసర్కరించుకుని చేవెళ్ళ మండల కేంద్రంలో అయన చిత్రపటానికి పూలమాలలు వెసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి చేవెళ్ల మండల కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి మాట్లాడుతూ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ప్రజల గుండేల్లో చిరస్దాయిగా నిలిచిపోయిన మహనీయుడన్నారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం స్వతంత్ర భారతావని రూపశిల్పిగా, రైతుల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తిగా గుర్తింపుపోందారన్నారు.భారత తొలి ఉపప్రధానిగా విశేష సేవలను అందించిన అయనను మరో మారు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల దళిత మోర్చ అద్యక్షుడు ఎర్రవల్లి అశోక్, బిజెపి టౌన్ అద్యక్షుడు గాజుల గూడెం శ్రీనివాస్‌రెడ్డి, బిజెవైఎం టౌన్ అద్యక్షుడు బండారి శేఖర్‌రెడ్డి, బిజెవైఎం మండల ఉపాధ్యక్షుడు క్రిష్ణామోహన్.బిజెపి సీనియర్ నాయకుడు శర్వలింగం,రఘు, బండారి కిరణ్‌రెడ్డి,వడ్ల శివప్రసాద్‌చారి, దామోదర్ చారి తదితరులు పాల్గొన్నారు.


చేవెళ్లలో సర్దార్‌వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వెసి నివాళులర్పింస్తున్న బిజెపి చేవెళ్ల మండల కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి

## మునీరాబాద్ గ్రామాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య



మునీరాబాద్‌లోని పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

**మేడ్చల్, డిసెంబర్ 15. ప్రభాతవార్త ః**

మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ గ్రామాన్ని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నర్సరీ, పల్లె ప్రకృతి వనం, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. గ్రామాభివృద్ధితో పాటు పచ్చదనం పెంపొందించాలని, దేవాలయం లాంటి పల్లె ప్రకృతి వనం నిర్వహణ సక్రమంగా చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు. పారిశుధ్యం పరిరక్షణకు నిరంతరం పాటుపడాలని తెలిపారు. నగర చేరువలో ఉన్న ఈ గ్రామాన్ని ముఖ్యమంత్రి, మంత్రులు సందర్శించే అవకాశం ఉన్నందును అలర్ట్‌గా ఉండాలని సర్పంచ్ గణేష్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, ఎండిఓ పద్మావతి, ఎంపిటిసి రఘు, ఉప సర్పంచ్ నర్సింగ్‌రావు, ఎంపీఓ వినూత్న తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన డిఎంఅండ్‌హెచ్ఓ



శామీర్‌పేట ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్

**శామీర్‌పేట, డిసెంబరు 15, ప్రభాతవార్త**

శామీర్‌పేట ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సందర్శించారు. గురువారం ఆయన సందర్శించి జిల్లా వ్యాక్సిన్, సెంట్రల్ స్టోర్‌ను ఆకస్మికంగ సందర్శించి తనిఖీ చేశారు. జిల్లా అధికారి మొదటి విడత 2018లో కంటి వెలుగు ప్రోగ్రామ్-1కింద నాటి మిగులు సింగిల్ విజన్ (మోనోవిజన్), బైఫోకల్స్ దృష్టి దిద్దుబాటు కోసం ఉపయోగించే కళ్ల అద్దాలను అధికారి వ్యక్తిగతం వాటి నాణ్యతను తనిఖీచేశారు. మేడ్చల్ జిల్లాలో జనవరి 18వ తేదీ నుంచి కంటి వెలుగు కార్యక్రమం-2లో మందులు, కళ్లఅద్దాల పంపిణీలో ఎలాంటి లోపాలు ఉండకూడదని జిల్లా వ్యాక్సిన్‌సెంట్రల్ స్టోర్స్ సిబ్బందికి ఆయన సూచించారు. ఆరోగ్యకేంద్రంలో ఇన్‌పేషంట్ వార్డులో రక్తహీనత పై గర్భిణీలకు ఆయన సలహాలు సూచనలు ఇచ్చారు. డెంటల్ ఔట్‌పేషంట్ సేవలను పరిశీలించారు. ఔట్‌పేషంట్,ప్రొసిడ్యూరల్ సేవలను మెరుగుపర్చాలని డెంటల్ అసిస్టెంట్ సర్జన్‌కు ఆయన సూచించారు. దీనిలో డాక్టర్లు శ్రీకాంత్, డాక్టర్ మనుపప్పన్, పలువురు సిబ్బంది ఉన్నారు.

## ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మౌనేశ్వర్ చారీ

**పెద్దేముల్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన మౌనెశ్వర్‌చారీ ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనట్లు తెలిపారు.జగిత్యాలలో జరిగిన ఏబివిపి 41వ రాష్ట్ర మహసభల ముగింపు సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులను రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి అధ్వర్యంలో రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన మౌనెశ్వర్ చారీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మరో సారి భాధ్యత అప్పజెప్పిన రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని, విద్యా వ్యవస్థలో తలెత్తిన సమస్యలపై పోరాటం చేస్తామని స్పష్టంచేశారు.

## టిపిసిసి జనరల్ సెక్రెటరీని కలిసిన మండల నాయకులు



టిపిసిసి జనరల్ సెక్రెటరీని కలిసిన మండల నాయకులు

**బషీరాబాద్,డిసెంబరు 15,ప్రభాతవార్త:**

టిపిసిసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా బాధ్యతలు చేపట్టిన పెద్దముల్ జడ్పిటిసి ధారాసింగ్ ను బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం నాడు తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి పూలమాల శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కలాల్ నర్సిములు గౌడ్, లక్ష్మణ్ రావు,ఈశ్వర్,ఆల్తాఫ్ తదితరులు ఉన్నారు.

## పిరమిడ్ ధ్యాన మహా యాగానికి కౌన్సిలర్ విరాళం



విరాళం చెక్కును అందజేస్తున్న కౌన్సిలర్ దంపతులు.

**షాద్‌నగర్, డిసెంబర్ 15, (ప్రభాతవార్త) :**

పిరమిడ్ ధ్యాన మహాయాగానికి తమ వంతు సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని షాద్‌నగర్ మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్ నడికూడ సరితాయాదగిరి యాదవ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ సమీపంలోని పిరమిడ్ స్పిరి చువల్ సొసైటీ మూమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించే ధ్యాన మహా యాగానికి గురువారం షాద్‌నగర్ మున్సిపల్ కౌన్సిలర్ నడికూడ సరితాయాదగిరి యాదవ్ దంపతులు తమ వంతు సహాయంగా రూ.10వేల రూపాయల విరాళం చెక్కును పిరమిడ్ మాస్టర్ దామోదర్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ... ఎన్నో జన్మల పుణ్యఫలం ఉండటం వల్లే ఆ మహా యాగానికి మీ దంపతుల సహాయం అందిందని ఆయన కౌన్సిలర్ నడికూడ సరితాయాదగిరి దంపతులను ఆశీర్వదించారు. పిరమిడ్‌లో నిర్వహించే ధ్యాన మహా యాగానికి తమ వంతు సహాయంగా చేయుతను అందించే భాగ్యం మాకు కల్గించినందుకు గడ్డం సత్యనారాయణ యాదవ్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం సత్యనారాయణయాదవ్, పిరమిడ్ ధ్యాన మహా యాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాఠశాల భవనంకు శంకుస్థాపన

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 15,(ప్రభాతవార్త):**

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎల్కగూడ గ్రామంలో శుక్రవారం పాఠశాల భవన నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ యాదమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 10:30లకు భూమిపూజ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు.నాయకులు హజరై కార్యక్రమాని విజయవంతం చేయాలని సూచించారు.

## జేఈ వ్యాక్సినేషన్ వంద శాతం అయ్యేలా సహకరించాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

మెదడువాపు వ్యాధి నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సహకరించి తొమ్మిది మాసాల నుండి 15 సంవత్సరాల పిల్లలకు జేఈ వ్యాక్సినేషన్ వంద శాతం అయ్యేలా సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మెదడువాపు వ్యాధి నియంత్రణకు సంక్షేమ శాఖల అధికారులు,మండల విద్యాశాఖ అధికారులు,ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు,సిడిపిఓలతో ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...9 నెలల నుండి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికి సంబంధిత శాఖల సహకారంతో జేఈ వ్యాక్సినేషన్ వందశాంతం పూర్తి చేసేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు.అంగన్‌వాడీ కేంద్రాలలో 1 నుండి 5 సంవత్సరాల పిల్లల వివరాలు ,6 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల పూర్తి వివరాలు వెంటనే అందజేయాలని కోరారు.ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు కుడి కాలుకు,15 సంత్సరాలలోపు పిల్లలకు కుడి చేతి రెట్టకు టీకాలు వేయబడతాయని తెలిపారు.వ్యాక్సినేషన్ ద్వారా ఎలాంటి దుష్ప్రభావాలు లేవని,సురక్షితమైనదని తెలిపారు.ప్రతి రోజు ఒక ఏఎన్ఎం 100 మంది పిల్లలకు టీకాలు వేసే విధంగా చూడాలన్నారు.పిల్లల తల్లిదండ్రులకు జేఈ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరికి వ్యాక్సినేషన్ అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు.విద్యాశాఖ ,ఐసిడిఎస్ శాఖలు గ్రామ పంచాయతీల వారీగా తమ పరిధిలోని పాఠశాలలో అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న విద్యార్థుల వివరాలను వెంటనే అందజేసి వ్యాక్సినేషన్ కొరకు వైద్య శాఖకు సహకరించాలని కోరారు.అన్ని మండల కేంద్రాలలో ఎంపిడివోల ఆధ్వర్యంలో జేఈ వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప వైద్య అధికారి జీవరాజ్,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజీ,జిల్లా సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి, వైద్యశాఖ స్టాటిస్టికల్ ఆఫీసర్ చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సిఎం రిలీఫ్‌ఫండ్ : ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

**పరిగి,కుల్కచర్ల డిసెంబర్ 15,ప్రభాతవార్త;**

తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న సిఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని పరిగి శాసనసభ్యుడు కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని పీరంపల్లి గ్రామానికి చెందిన సైదుపల్లి మొగులయ్యకు లక్ష రూపాయల చెక్కును ఆయన నివాసంలో అందించారు.మొగులయ్య గత కొన్ని నెలల నుండి అనారోగ్యంతో బాదపడుతూ హైదరాబాద్ నిమ్స్ హస్పిటల్‌లో చికిత్స పొందాడు.వ్యాది నయం కావాలంటే ఆపరేషన్ అత్యవసరమని డాక్టర్లు నిర్దారించారు.పేదకుటుంబమయిన మొగులయ్య అంత ఖర్చు భరించే శక్తి లేకపోవడంతో ఎమ్మెల్యే మహేష్‌రెడ్డిని సహయం అర్థించారు.వెంటనే స్పందించిన ఆయన సిఎం రిలీఫ్‌ఫండ్‌ద్వార లక్ష రూపాయల ఎల్‌వొసి చెక్కును ఆయనకు మంజూరు చేయించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టాక అన్ని వర్గాల సంక్షేమానికి సిఎం కేసిఆర్ పెద్దపీట వేస్తున్నారని పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహయనిధి ద్వార ఎంతో మందికి లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతో మందికి సిఎం రిలీఫ్‌ఫండ్ అందించామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అద్యక్షుడు శేరి రాంరెడ్డి,మండల రైతు సమన్వయ సమితి అద్యక్షుడు కేబి రాజు,రాంరెడ్డిపల్లి దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

## శంకర్‌పల్లికి చేరిన స్వచ్ఛ సందేశ్ రథయాత్ర




శంకర్‌పల్లికి చేరిన స్వచ్ఛ సందేశ్ రథయాత్ర

**శంకర్‌పల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త :**

బొల్లారంలోని అయ్యప్ప దేవాలయం నుండి స్వచ్ఛ సందేశం రథయాత్ర గురువారం శంకర్‌పల్లికి రావడం జరిగింది. స్వచ్ఛ సందేశ్ రథయాత్ర ముఖ్య ఉద్దేశ్యం గురించి శంకర్‌పల్లి గురుస్వాములు దండు మోహన్, మిర్యాల శ్రీనివాస్, గుండా శేఖర్ స్వాములు మాట్లాడుతూ....శబరిమలలో అయ్యప్ప స్వాములు ఎలా ఉండాలి ఎట్లాంటి వస్తువులు తీసుకెళ్లాలి ప్లాస్టిక్ రహితంగా ఇరుముడ్ల వెంట వస్తువులు తీసుకెళ్తే అక్కడ పర్యావరణ పరిశుభ్రంగా ఉంటుందని, అలాగే స్వాములు పరిశుభ్రతను కఠినంగా పాటించాలన్నారు. నియమనిష్టలను ఏకాగ్రతతో చేస్తూ స్వచ్ఛ సందేశ్ రథయాత్ర యొక్క సంకల్పాన్ని అందరూ నెరవేర్చాలని, ఈ రథం మన రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు 900కిలో మీటర్లు ప్రయాణిస్తుందని, దీని ద్వారా అందరూ కూడా శబరిమల అయ్యప్ప సన్నిదానంలో ఎలా మాల్చుకోవాలని ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయం అందరికి తెలుస్తుందన్నారు. కావున ఇట్టి రథం ద్వారా తెలియపర్చిన విషయాలు స్వాములు అందరూ ఖచ్చితంగా అమలు చేస్తే పర్యావరణానికి మనం ఎంతో మేలు చేసిన వారవుతామని, స్వచ్ఛ భారత్ కూడా మనం ప్రోత్సహించినట్టు అవుతుందని, ఈ స్వచ్ఛ సందేశ్ రథయాత్ర యొక్క ఉద్దేశ్యాన్ని మనం దిగ్విజయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వెంకట్‌రెడ్డిస్వామి, మల్లారెడ్డి స్వామి, శంకర్‌పల్లి అయ్యప్పస్వామి దేవాలయ సన్నిదానం స్వాములు తదితరులు ఉన్నారు.

## 18 నుంచి షాద్‌నగర్‌లో టౌన్‌లెవల్ చదరంగం పోటీలు

### - 17 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్న మాస్టర్ జగన్



పోటీలకు సిద్ధమవుతున్న చిన్నారులు

**షాద్‌నగర్, డిసెంబర్ 15, (ప్రభాతవార్త) :**

చిన్నారుల్లో దాగి ప్రతిభను వెలికి తీయడానికి చదరంగం క్రీడ ఒక మంచి వేదికగా నిలుస్తుందని, అలాంటి చదరంగం పోటీలను షాద్‌నగర్‌లో ఈనెల 18 ప్రారంభిస్తున్నామని షాద్‌నగర్ చెస్ అకాడమీ కోచ్ నేషనల్ గోల్డ్ మేడలిస్ట్ వారణాసి జగన్ గురువారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... షాద్‌నగర్‌లో టౌన్ లేవల్‌లో చదరంగం పోటీలను మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. చిన్నారుల్లో ప్రతిభను వెలికి తీస్తూ వారికి మరిన్ని మెలకువలు నేర్పించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈనెల 18స్థానిక శాస్త్రా స్కూల్‌లో ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభం అవుతాయని, ఆసక్తి కలిగిన చిన్నారులు ఈనెల 17వ తేది సాయంత్రం వరకు ధరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు.

## యాచారం సహకార సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**యాచారం, డిసెంబర్ 15 ప్రభాతవార్త :**

యాచారం మండల కేంద్రంలోని ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం 2023 క్యాలెండర్‌ను సంఘ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులు పొందిన రుణాలను తిరిగి సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సహకార సంఘాన్ని జిల్లాలోనే అభివృద్ధిలో ప్రధమంగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో నాగరాజు, వైస్ చైర్మన్ కారింగ్ యాదయ్య, డైరెక్టర్లు స్వరూప శ్రీనివాస్, మద్దెల శశికళ, కొండాపురం కలమ్మ, మల్లారెడ్డి, మధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు

## అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు



విలేకరులతో మాట్లాడుతున్న టీఆర్ఎస్ గిరిజన సంఘం నాయకులు

**కొడంగల్,డిసెంబర్ 15ప్రభాతవార్త**

కొడంగల్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అద్వర్యంలో గిరిజన తండాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని టీఆర్ఎస్ పార్టీ గిరిజన సంఘం నాయకులు దేశ్యానాయక్, టీటీ.రామునాయక్,శంకర్‌నాయక్,నెహ్రునాయక్,అన్నుభాయి తదితరులు అన్నారు. గురువారం వారు స్దానిక ఐబిలో విలేకరులతో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి పలుగురాళ్లతండా,ఎక్కచెర్వుతండాలకు బీటీ,రోడ్లు మంజూరీ కావడంతో గిరిజన సంఘం అద్వర్యంలో సీఎం కేసీఆర్,మంత్రి సత్యవతిరాథోడ్,ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరగిందన్నారు.అదే సమయంలో కార్యక్రమానికి సంభంధం లేని గిరిజన మహిళ లారీ ప్రమాదంలో గాయాలైన సంఘటనపై కాంగ్రేస్ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం సరికాదన్నారు.గిరిజన సంఘం నాయకులపై అనుచిత వాఖ్యలు చేసిన కాంగ్రేస్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి తక్షణమే క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.సమావేశంలో రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



అప్పారెడ్డిగూడలో ఉచిత పశువైద్య శిబిరంలో సర్పంచ్

**షాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :**

రైతులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అప్పారెడ్డిగూడ సర్పంచ్ పూజితశ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని అప్పారెడ్డిగూడ గ్రామంలో పశువుల ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పశువులు ఉన్న రైతులు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పశువైద్యాధికారి స్రవంతి, రైతులు తదితరులు ఉన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మనసు ప్రశాంతత



మాజీ ఎమ్మెల్యే రత్నంను సన్మానిస్తున్న నాయకులు

**శంకర్‌పల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** ఆధ్యాత్మిక చింతనతోనే మనసు ప్రశాంతంగా ఉంటున్నది చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం తెలిపారు. మండలంలోని పొద్దటూర్ గ్రామంలో కావలి తిరుపతిరెడ్డి నిర్వహించిన అయ్యప్ప మహాపడిపూజకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ...41రోజు అయ్యప్ప మాల దీక్షలో ఉండడం ఎంతో గొప్ప విషయమని, ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నరసింహ్మారెడ్డి, ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి,ఉదయ్‌మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, నరసింహ, జనార్ధన్‌రెడ్డి ఉన్నారు.

## యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి : టిఎస్ యుటిఎఫ్



మహాసభల పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**యాచారం, డిసెంబర్ 15 ప్రభాతవార్త**

జనవరి 13, 14, 15 తేదీలలో మన్నెగూడలో నిర్వహించే టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గాలయ్య, జిల్లా కోశాధికారి జగన్నాథ్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని వివిధ పాఠశాలల్లో యుటిఎఫ్ మహాసభల విజయవంతానికై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు ఏడు సంవత్సరాల నుండి ప్రమోషన్లు, బదిలీలు లేక వివిధ పాఠశాలల్లో ఖాళీలు ఏర్పడ్డాయన్నారు. దీని వలన ప్రభుత్వ విద్యారంగం బలహీనమవుతుందన్నారు. పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రమోషన్లు, బదిలీలను చేపట్టాలని డిమాండ్ చేశారు. 317 జీవో కారణంగా అనేక మంది ఉపాధ్యాయులు తమ స్థానిక జిల్లాలను కోల్పోయి ఎంత దూరంలో ఇతర జిల్లాల్లో ఉన్న పాఠశాలల్లో పనిచేయాల్సి నటువంటి పరిస్థితి వచ్చిందని, సత్వరమే వారి సమస్యను పరిష్కరించి తగు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన ఈఎల్ జీవోను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సలువాల నర్సింహ, అంజయ్య, యాదయ్య, మహేష్, మదార్ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్‌లో సర్దార్ పటేల్ విగ్రహన్ని ఆవిష్కరించిన మంత్రి మల్లారెడ్డి



కిష్టాపూర్‌లో సర్దార్ పటేల్ విగ్రహన్ని ఆవిష్కరించిన మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, డిసెంబర్ 15. ప్రభాతవార్త ః**

ఉక్కు మనిషి సర్ధార్ వల్లబాయ్ పటేల్‌ను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కషి చేయాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్‌లో గల అర్చన కాలనీలో ఏర్పాటు చేసిన సర్ధార్ వల్లబాయ్ పటేల్ విగ్రహన్ని మంత్రి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, స్థానిక కౌన్సిలర్ గణేష్, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, అర్చన సేవా సమితి అద్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, సభ్యులు సుధాకర్‌చారీ, బుచ్చిరాములు, మోహన్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, వర్ధన్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, అశోక్, గిరిబాబు, సుధీర్, దీపక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ ఈకేవైసీపై రైతులకు అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ శంకర్‌రాథోడ్

**కొడంగల్,డిసెంబర్ 15ప్రభాతవార్త**

మండల పరిధిలోని అన్నారం గ్రామంలో వ్యవసాయాధికారులు రైతులకు పీఎం కిసాన్ ఈకేవైసీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏడీఏ శంకర్ రాథోడ్,ఏఈఓ దేవేందర్‌లు మాట్లాడుతు రేషన్‌కార్డు ప్రకారం ప్రతి రైతు పీఎం కిసాన్ డబ్బులు అకౌంట్‌లో జమ చేయడం జరుగుతుందన్నారు.ఇందుకుగాను భార్యభర్తలు ఇద్దరు పట్టాదారులుగా ఉంటే ఎవరికో ఒకరికి మాత్రమే వర్తిస్తుందని,ఎవరి ఫోన్ నెంబర్ వారికి విడిగా ఉండాలన్నారు.ఒకటే ఫోన్ నెంబర్ తండ్రి కొడుకుకు ఆధార్ కార్డు లింగ్ ఉంటే ఇద్దరిలో ఒకరికి మాత్రమే డబ్బులు జమచేయడం జరుగుతుందన్నారు. ఇంకొకరికి అప్పటికే ఈకైవైసీ అయినట్లు చూపిస్తుందన్నారు.కానీ డబ్బులు జమ చేయబడవన్నారు.ఇందుకుగాను కచ్చితంగా ఏ రైతు ఆ రైతుకు ఫోన్ నెంబర్ లింక్ అయి ఉండాలన్నారు.అలా ఉంటేనే డబ్బులు జమచేయడం జరుగుతుందన్నారు.సమావేశంలో గ్రామ రైతులు,ప్రజలు,అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రావుల్‌పల్లిలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ పోస్టర్‌ల విడుదల



అంబేద్కర్ విగ్రహవిష్కరణ వాల్‌పోస్టర్‌లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కొడంగల్ రూరల్, డిసెంబర్ 15 (పభాతవార్త)ః** ఈ నెల 19న రావుల్‌పల్లిలో అంబేద్కర్ విగ్రహవిష్కరణ సందర్భంగా గురువారం అంబేద్కర్ సంఘం తాలూకా అధ్యక్షుడు రమేశ్‌బాబు ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ వాల్‌పోస్టర్‌లను శుక్రవారం కొడంగల్ నియోజకవర్గంలోని అన్నీ మండలాలు మద్దూర్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, కోస్గి, దుద్యాల్, కొత్తపల్లి, గుండుమాల్, కొడంగల్ మండలాల్లో ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. వాల్‌పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి అంబేద్కర్‌వాదులు, అభ్యుదయవాదులు, ప్రజా సంఘాల నాయకులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన నరేడ్లగూడ

**షాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** స్వామియే శరణం అయ్యప్ప అంటూ నరేడ్లగూడ గ్రామం మార్మోగింది. షాబాద్ మండల పరిధిలోని నరేడ్లగూడ గ్రామంలో గురువారం బీసీసేన జాతీయ అయ్యప్పస్వామి పూజ అంగరంగ వైభవ ంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. బీసీసేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణయాదవ్ గృహంలో దర్పల్లి రవీందర్‌గురుస్వా మి ఆధ్వర్యంలో అయ్యప్ప పూజ చేశారు. పూజా కార్యక్రమంలో ఆయా గ్రామాల స్వాములు తదితరులు ఉన్నారు.



మహాపడి పూజ కార్యక్రమం